http://www.agnidharanews.com

# అగ్నిధార

గురువారం 14 నవంబర్ 2024

నిజాల నిప్పు కణిక

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad






## కలెక్టర్‌పై కావాలనే బీఆర్ఎస్ శ్రేణులదాడి

- మల్లు భట్టివిక్రమార్క
- కొడంగల్‌ను అభివృద్ధి చేయాలని రేవంత్ రెడ్డి నిర్ణయించారన్న డిప్యూటీ సీఎం
- పరిశ్రమలు రావాలంటే భూసేకరణ జరగాలన్న భట్టివిక్రమార్క
- దాడులు సమస్యలకు పరిష్కారం కాదన్న ఉపముఖ్యమంత్రి


# తూతూ మంత్రంగా సర్వే



- సమాచారం సేకరించేందుకు వెళ్లిన వారిపై జనం గరం!
- వారం రోజుల క్రితం ప్రారంభమయిన కులగణన సర్వే విషయంలో ఒకింత ప్రజలు భయాందోళనలు
- వ్యక్తిగత కుటుంబ వివరాలను చెప్పేందుకు కూడా పెద్దగా ఆసక్తి కనపర్చడం లేదు
- కొందరు తప్పుడు సమాచారం ఇచ్చి సిబ్బందిని త్వరగా పంపుతున్నారని తెలిసింది.
- కులగణన సర్వే ఏ మేరకు సక్సెస్ అవుతుందన్నది చూడాల్సి ఉంది
- సమగ్ర సమాచారం లభిస్తుందా? అన్న సందేహాలు కలుగుతున్నాయి.

హైదరాబాద్

తెలంగాణలో వారం రోజుల క్రితం ప్రారంభమయిన కులగణన సర్వే విషయంలో ఒకింత ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. కులగణన సర్వేలో వ్యక్తిగత వివరాలను కూడా అడుగుతుండటంతో వాటిని చెప్పేందుకు ప్రజలు నిరాకరిస్తున్నారు. ఫోన్ నెంబరు, ఆధార్ నెంబరు ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారు. వ్యక్తిగత కుటుంబ వివరాలను చెప్పేందుకు కూడా పెద్దగా ఆసక్తి కనపర్చడం లేదు. కొందరు తప్పుడు సమాచారం ఇచ్చి సిబ్బందిని త్వరగా పంపుతున్నారని తెలిసింది. దీంతో కులగణన సర్వే ఏ మేరకు సక్సెస్ అవుతుందన్నది చూడాల్సి ఉంది. సమగ్ర సమాచారం లభిస్తుందా? అన్న సందేహాలు కలుగుతున్నాయి. ఫోన్ నెంబర్లు ఇచ్చేందుకు ఎక్కువ మంది ప్రజలు నిరాకరిస్తున్నట్లు ఎన్యుమరేటర్లు చెబుతున్నారు. అదే సమయంలో ఆస్తుల - మిగతా3లో



## మీ కాళ్లపై మీరు నిలబడండి..

- అజిత్ పవార్ వర్గానికి 'సుప్రీం' అడ్వైజ్..
- ఎన్నికల్లో శరద్ పవార్ ఫొటోను ఉపయోగించొద్దు
- ఎందుకంటే రెండు పార్టీల మధ్య సైద్ధాంతిక విభేదాలున్నాయి
- శరద్ పవార్, అజిత్ పవార్ ఇద్దరూ కోర్టుకు వచ్చే బదులు ఎన్నికలపై దృష్టి సారించాలి

## గులాబీ పార్టీ.... ప్రాంతీయమా... జాతీయమా.

- బీఆర్ఎస్ పార్టీ మనుగడపై మరోసారి పార్టీ శ్రేణులను గందరగోళంలో పడేశాయి.
- మహారాష్ట్ర ప్రజలారా బీజేపీ, కాంగ్రెస్ కు ఓటు వేయకండి.. ప్రాంతీయ పార్టీలకే ఓటు వేయండని కోరారు
- ఉత్తర ప్రదేశ్, బెంగాల్ లో బీజేపీని నిలువరించింది ప్రాంతీయ పార్టీలేనంటూ చెప్పుకొచ్చారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన తాజా వ్యాఖ్యలు

హైదరాబాద్

ఢిల్లీ పర్యటనలో ఉన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన తాజా వ్యాఖ్యలు బీఆర్ఎస్ పార్టీ మనుగడపై మరోసారి పార్టీ శ్రేణులను గందరగోళంలో పడేశాయి. కేటీఆర్ ఢిల్లీలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ దేశంలో జాతీయ పార్టీలు కాంగ్రెస్, బీజేపీలు మాత్రమే ఉండాలన్న సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ మహారాష్ట్ర ప్రజలారా బీజేపీ, కాంగ్రెస్ కు ఓటు వేయకండి.. ప్రాంతీయ పార్టీలకే ఓటు వేయండని కోరారు. ప్రాంతీయ పార్టీలను బలోపేతం చేయండని, బీజేపీని ఆపే దమ్ము కాంగ్రెస్ కు లేదని వ్యాఖ్యానించారు. ఉత్తర ప్రదేశ్, బెంగాల్ లో బీజేపీని నిలువరించింది ప్రాంతీయ పార్టీలేనంటూ చెప్పుకొచ్చారు. అయితే తాను వర్కింగ్ ప్రెసిండెంట్ గా ఉన్న బీఆర్ఎస్ పార్టీని - మిగతా3లో



## బుల్డోజర్ చర్యకు అధికారులదే బాధ్యత

- నష్టపరిహారం చెల్లించాలి
- సుప్రీం కీలక మార్గదర్శకాలు
- రాత్రిపూట ఇళ్లు ఖాళీ చేయించి మహిళలు, పిలలను రోడ్లపై నిలబెట్టడం సరైన చర్యకాదు

### కలెక్టర్‌పై దాడి వెనుక ఎవరున్నారో

## గుర్తించి చర్యలు తీసుకుంటాం



- ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకు వచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శ
- నిందితులను మీడియా ముందు ప్రవేశపెడతామన్న మంత్రి
- రైతుల పేరుతో కొంతమంది దౌర్జన్యానికి పాల్పడ్డారని ఆగ్రహం

హైదరాబాద్

వికారాబాద్ జిల్లా కలెక్టర్‌పై లగచర్లలో జరిగిన దాడి ఘటన వెనుక ఎవరు ఉన్నారో గుర్తించి తప్పకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. ఇలాంటి ఘటనల ద్వారా ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకువచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... దాడి ఘటనకు సంబంధించి నిందితులను మీడియా ముందు ప్రవేశపెడతామన్నారు. రైతుల పేరుతో కొంతమంది గులాబీ ముసుగు వేసుకొని దౌర్జన్యానికి పాల్పడ్డారని ధ్వజమెత్తారు. ఈ ఘటన వెనుక ఎవరు ఉన్నారో బయటకు రావాల్సి ఉందన్నారు. వికారాబాద్ ఘటన వెనుక ఉన్నది ఎవరో త్వరలో తేల్చుతామన్నారు. ప్రజలకు మంచి చేద్దామని తాము భావిస్తే బద్నాం చేయాలనుకోవడం దారుణమన్నారు.

### ఫోన్ ట్యాపింగ్ కేసు..

## నలుగురు మాజీ ఎమ్మెల్యేలకు నోటీసులు

- తాజాగా ఈ కేసులో ఈ రెండు జిల్లాలకు చెందిన నలుగురు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ అయ్యాయి
- కేసులో భాగంగా గురువారం విచారణకు హాజరు కానున్నారు
- లింగయ్య. ఫోరెన్సిక్ రిపోర్ట్ నివేదిక ఆధారంగా పోలీసులు నోటీసులు ఇచ్చారు.



ఫోన్ ట్యాపింగ్ కేసు ఆసక్తికర మలుపులు తీసుకుంటోంది. ఉమ్మడి నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల చుట్టూ ఈ వ్యవహారం నడుస్తోంది. తాజాగా ఈ కేసులో ఈ రెండు జిల్లాలకు చెందిన నలుగురు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ అయ్యాయని తెలుస్తోంది. అందులో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కూడా - మిగతా3లో




## అలాచేస్తే... ఇంటింటికి రూ.75,000

- కాంగ్రెస్, ఆర్జేడీ, జేఎంఎం చాలాకాలంగా ఈ ప్రాంతాన్ని పాలిస్తున్నాయి
- ముఖ్యమంత్రి స్వయంగా ఈ ప్రాంతం నుంచే ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు
- కానీ ప్రజలు మాత్రం పనుల కోసం వేరే రాష్ట్రాలకు వెళ్లిపోయారు
- ఆయా వర్గాల హక్కులను బలహీనపరచేందుకు, చరమగీతం పాడేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది

# బుల్డోజర్ చర్యకు అధికారులదే బాధ్యత





**ఢిల్లీ:** బుల్డోజర్ యాక్షన్ పేరుతో వ్యక్తుల ఇళ్లు, ఆస్తుల కూల్చివేతపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అధికారులు జడ్జిల్లా మారి నిందితుల ఆస్తులను కూల్చే నిర్ణయం తీసుకోవడం సరికాదంటూ సుప్రీం వ్యాఖ్యానించింది. కేవలం ఓ కేసులో నిందితులు, దోషులుగా ఉన్నంతమాత్రాన వ్యక్తుల ఆస్తులను ధ్వంసం చేయడం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని ధర్మాసనం పేర్కొంది. ఆస్తుల కూల్చివేతపై మార్గదర్శకాలను రూపొందించాలని కోరుతూ సుప్రీం కోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. దీనిపై బుధవారం జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది. ఈ మేరకు కీలక మార్గదర్శకాలను వెలువరించింది.

సొంతింటి కలను కాలరాయకండి..

ప్రతి కుటుంబం సొంతింటిని కలిగి ఉండాలని ఎన్నో కలలు కంటుంది. నేరానికి శిక్ష కింద వారి ఆస్తులను లాక్కుని ధ్వంసం చేసే హక్కు అధికారులకు ఉంటుందా అనేది ఇక్కడ ముఖ్యమైన ప్రశ్న. చట్టబద్ధమైన పాలన ప్రజాస్వామ్య ప్రభుత్వానికి పునాది. నిందితల నేరం రుజువు కాక ముందే వారిని శిక్షించే విధానాన్ని న్యాయవ్యవస్థ హర్షించదు అని జస్టిస్ గవాయ్ తీర్పు సందర్భంగా పేర్కొన్నారు.

వారిని కోర్టు విడిచిపెట్టదు..

ప్రజల ఆస్తులను ఏ కారణం చేత గానీ ధ్వంసం చేయరాదు. రాష్ట్రాల ఏకపక్ష చర్యల నుంచి వ్యక్తులకు రక్షణ కల్పించే విధంగా రాజ్యాంగం వారికి కొన్ని హక్కులను ఇచ్చింది. ఆస్తులను తీసి వేసేముందు వ్యక్తులకు సమాచారం ఇవ్వాల్సిన చట్ట నియమం ఒకటి ఉంది అని కోర్టు స్పష్టం చేసింది. రాష్ట్రాలుకానీ దాని ఎగ్జిక్యూటివ్ వ్యవస్థలు కానీ మితిమీరిన చర్యలు తీసుకోవడానికి వీల్లేదు. నిరంకుశత్వంతో నిందితులు, దోషుల హక్కులను రాష్ట్రాలు ఉల్లంఘించరాదు. ఏ అధికారి అయినా ఇటువంటి అధికార దుర్వినియోగానికి పాల్పడితే వారికి జరిమానా విధించాల్సి ఉంటుంది. హక్కుల విషయంలో దుర్మార్గంగా ప్రవర్తించిన వారిని న్యాయస్థానం విడిచిపెట్టదు అని కోర్టు తెలిపింది. కేవలం ఆరోపణల ఆధారంగా వ్యక్తులను దోషులుగా ప్రకటించలేం. వారు ఆస్తులకు నష్టం కలిగిస్తే అది న్యాయవ్యవస్థను ధిక్కరించడం కిందకే వస్తుంది. అధికారులు జడ్జులగా మారి నిందితుల ఆస్తులను కూల్చివేసే నిర్ణయాన్ని తీసుకోకూడదు అని కోర్డు రాష్ట్రాలకు మొట్టికాయలు వేసింది. ప్రతి వ్యక్తికి ఇంటి ద్వారా ఆశ్రయం పొందే హక్కు ఉంది. దానిని తొలగిస్తే ఆర్టికల్ 19 ప్రకారం ప్రాథమిక హక్కును ఉల్లంఘించిన నేరం కిందకు వస్తుంది అని కోర్టు చెప్పింది. తీర్పు సందర్భంగా జస్టిస్ గవాయ్ మాట్లాడుతూ రాత్రిపూట మహిళలను, పిల్లలను వీధుల్లో నిలబడేలా చేయడం ఆమోదించదగినది కాదన్నారు. ముందస్తు షోకాజ్ నోటీసు లేకుండా, నోటీసులు అందజేసిన నాటి నుంచి 15 రోజుల్లోపు కూల్చివేతలు చేపట్టే అధికారం ఎవరికీ లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. కూల్చివేత ప్రక్రియలను వీడియో తీయాలని కోర్టు ఆదేశించింది. ప్రభుత్వ భూమిలో అనధికారికంగా నిర్మాణాలు జరిగినా లేదా న్యాయస్థానం ద్వారా కూల్చివేతకు ఆదేశించినా తమ ఆదేశాలు వారికి వర్తించవని కోర్టు స్పష్టం చేసింది. రాజ్యాంగం, క్రిమినల్ చట్టాల ప్రకారం నిందితులు, దోషులకు కూడా కొన్ని హక్కులు ఉంటాయని వాటిని రక్షించాల్సిన అవసరం ఉందని తెలిపింది.

ఆర్టికల్ 142 ప్రకారం సుప్రీం కోర్టు కీలక మార్గదర్శకాలు..

కూల్చివేత ఉత్తర్వులు ఆమోదించబడిన తర్వాత కూడా అవసరమైతే వాటిని సవాలు చేయడానికి బాధిత పక్షానికి సమయం ఇవ్వాలి. రాత్రిపూట ఇళ్లు ఖాళీ చేయించి మహిళలు, పిలలను రోడ్లపై నిలబెట్టడం సరైన చర్యకాదని సుప్రీం పేర్కొంది. షోకాజ్ నోటీసు లేకుండా కూల్చివేత చేయకూడదు. దానికి మున్సిపల్ చట్టాలలో ఇచ్చిన సమయం ప్రకారం లేదా నోటీసు తేదీ నుంచి 15 రోజులలోపు ఏది ఆలస్యం అయితే దానికి సమాధానం ఇవ్వాలి.

మునుపటి తేదీ నుంచి ఎలాంటి ఆరోపణలు వచ్చినా కూల్చివేతలను నిలిపివేయాలని కలెక్టర్ ద్వారా షోకాజ్ నోటీసు పంపబడుతుంది. నేటి నుంచి నెల రోజుల్లోగా నిర్మాణాల కూల్చివేతలకు నోడల్ అధికారిని డీఎం నియమించనున్నారు.

నోటీసు ఉల్లంఘన రకం, వ్యక్తిగత విచారణ తేదీ, విచారణ రావాల్సిన వారి వివరాలు అందులో తెలియజేస్తారు. నిర్దిష్ట డిజిటల్ పోర్టల్లో దానిని అందుబాటులో ఉంచుతాం.

అథారిటీ వ్యక్తిగా విచారణను నిర్వహిస్తుంది. అన్ని నిమిషాలు రికార్డ్ చేయబడుతుంది. ఆ తర్వాత తుది ఉత్తర్వు జారీ చేయబడుతుంది. ఇది చట్టవిరుద్ధమైన నిర్మాణం చర్చించదగినదేనా అని సమాధానం ఇవ్వాలి. కూల్చవేత ఉద్దేశ్యం ఏమిటో చెప్పాలి. కూల్చివేతలను వీడియో తీసి నివేదికను డిజిటల్ పోర్టల్ లో ఉంచాలి.

కూల్చివేత నిబంధనలను ఉల్లంఘించిన అధికారులు బాధితుల ఆస్తులపై బాధ్యత వహించాల్సి ఉంటుంది. నష్టపరిహారం చెల్లించడంతో పాటు వారి వ్యక్తిగత ఖర్చులకు కూడా బాధ్యత అధికారులదే అవుతుంది.

నోటీసు బ్యాక్-డేటింగ్ ఆరోపణలను నిరోధించడానికి యజమాని/ఆక్రమణదారుకు షోకాజ్ నోటీసు అందిన వెంటనే, కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయానికి సమాచారం పంపబడుతుంది. స్వయంచాలక రసీదు వారి కార్యాలయం ద్వారా ఉండాలి.

ప్రతి మునిసిపల్ స్థానిక అధికారం ఈరోజు నుండి 3 నెలలలోపు నిర్దేశించబడిన డిజిటల్ పోర్టల్‌ను కేటాయించాలి, అందులో సేవకు సంబంధించిన వివరాలు, నోటీసును అతికించడం, ప్రత్యుత్తరం ఆమోదించబడిన ఆర్డర్ అందుబాటులో ఉండాలి.

# వైసీపీ ఎమ్మెల్యేల యూ టర్న్...
# అసెంబ్లీకి వెళ్దామంటూ సూచనలు



**విజయవాడ :** అసెంబ్లీకి వెళ్లేదే లేదని పార్టీ ఎమ్మెల్యేలను కూడా ఓ మాట అడగకుండా సొంతంగా నిర్ణయం తీసుకోవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారుతోంది. వచ్చింది 11 సీట్లే అవడంతో టెక్నికల్ గా ప్రధాన ప్రతిపక్ష హోదా దక్కదు. మరి 40 శాతం ఓట్ షేర్ దక్కించుకున్న పార్టీ ప్రజల పక్షాన సభలో ఎలా నిలబడాలో తెలియదా అన్న ప్రశ్నలు వస్తున్నాయి. సభలో ఏదో జరుగుతుందని లేనిపోని డౌట్లు పెట్టుకుని వెళ్లకుండా ఉండడం ఏంటని అంటున్నారు. చంద్రబాబుకు 23 మంది సభ్యులు ఉన్నారు. ఐదుగురిని లాగేస్తే 17-18 మంది అవుతారు. అప్పుడు ఆయనకు ప్రతిపక్ష నేత హోదా కూడా ఉండదు లాగేద్దాం అని కొందరన్నారని, అలా చేసి ఉంటే ఆయనకు ప్రతిపక్ష నేత హోదా కూడా ఉండేది కాదు. అక్కడ కూర్చుని ఉండేవారు కాదంటూ మాట్లాడారు. అంటే ప్రతిపక్ష హోదా దక్కాలంటే ఏ పార్టీకైనా 10 శాతం సీట్లు ఉండాలన్నది అందరికి తెలిసిన లెక్కే కదా. మరి ఇప్పుడు 11 సీట్లతో ప్రధాన ప్రతిపక్ష హోదా అడగడమే అసలైన వింతవాదన.ఇప్పుడు అసలు టాపిక్ ఏంటంటే.. అసెంబ్లీకి వెళ్లేది లేదని జగన్ అంటున్నారు. దూరంగా ఉంటున్నారు కూడా. కారణం.. అందరు ఎమ్మెల్యేల మాదిరే తనకు కూడా 2 నిమిషాలే మైక్ ఇస్తారని, కావాలనే తనకు ప్రతిపక్ష నేత హోదా ఇవ్వలేదని చెబుతున్నారు. మాజీ సీఎం అసలు అసెంబ్లీకి వెళ్లను అనడానికి ఇదే మెయిన్ రీజనా.. మరేదైనా ఉందా అన్న విషయం చుట్టూ చర్చ జరుగుతోంది. అయితే తెరవెనుక లెక్కలు చాలానే ఉన్నాయంటున్నారు. ఏపీ అసెంబ్లీలో సీట్లు గెలిచినవి నాలుగే పార్టీలు. అందులో టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేశాయి. అవి అధికార పక్షం. మరి సభలో ప్రజా సమస్యలపై మాట్లాడాల్సింది వైఎస్సార్ సీపీ మాత్రమే. కానీ తాము అక్కడ మాట్లాడం.. సభ బయటే మాట్లాడుతాం అంటోంది వైసీపీ. నిజానికి అసెంబ్లీకి వెళ్లకూడదు అన్న నిర్ణయం తీసుకోవడంపై వైసీపీలో అంతర్గతంగా రకరకాల చర్చలు జరుగుతున్నాయి.ఏ పార్టీ అయినా ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాలి. నేను అక్కడికి రాను.. ఇక్కడికి రాను.. అనడం ప్రజాస్వామ్యానికే పెద్ద ముప్పు అన్న వాదన కూడా పెరుగుతోంది. రైట్.. వైసీపీ అధినేత జగన్ సభకు వెళ్లకూడదని బలమైన నిర్ణయం తీసుకున్నారు. బాగానే ఉంది.. మరి మిగితా 10 మంది ఎమ్మెల్యేల అభిప్రాయం అసలు తీసుకున్నారా లేదంటే ఏకపక్షంగా తన నిర్ణయాన్ని అందరిపై రుద్దారా అన్న చర్చ పార్టీలో అంతర్గతంగా నడుస్తోంది. కొత్త ప్రభుత్వం వచ్చి ఆర్నెళ్లు కూడా కాలేదు. ఇప్పటి నుంచే సభకు వెళ్లకుండా ఉండడం అంటే రాజకీయంగా పార్టీకి పెద్ద దెబ్బే పడుతుందన్నది టాక్. ప్రజాస్వామ్యబద్ధంగా ఎమ్మెల్యేగా ఎన్నికై? ప్రజాసమస్యలు ప్రస్తావించాల్సిన అసెంబ్లీకి హాజరుకాకపోతే ప్రజలు మనల్ని క్షమించరేమో అని అటు ఓడిపోయిన ఎమ్మెల్యేలు, గెలిచిన వైసీపీ ఎమ్మెల్యేలు తెగ బాధపడిపోతున్నారట.ప్రజలు ఓట్లేసి గెలిపిస్తే అదే ప్రజల తరపున ప్రభుత్వాన్ని అసెంబ్లీలో నిలదీయాల్సింది పోయి ఇలా ప్రతిపక్ష హోదా ఇవ్వలేదనే కారణాలతో అసెంబ్లీకి వెళ్లకపోవడం ఏంటని మదనపడిపోతున్నారట. ఇలా చేస్తే వచ్చే ఎన్నికల్లో ప్రజల దగ్గరకు ఏ ముఖం పెట్టుకుని వెళ్తాం అన్నది కూడా లోలోన ఇబ్బందిపెడుతున్న మ్యాటర్. గతంలో 151మంది ఎమ్మెల్యేల బలం వైసీపీకి ఉన్నపుడు కేవలం 23సీట్లు మాత్రమే గెలిచిన చంద్రబాబు అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యారని అలాంటప్పుడు మనం మాత్రం ఎందుకు హాజరుకాకూడదన్న పాయింట్ చుట్టూ వైసీపీలో సీరియస్ గా చర్చ సాగుతోందంటున్నారు. అసెంబ్లీ సమావేశాలకు వెళ్లాలా.. వద్దా అన్న విషయంపై తమ అభిప్రాయం తీసుకోకుండా.. జగన్ ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం చుట్టూ కూడా ఇంటర్నల్ గా డిస్కషన్ నడుస్తోందంటున్నారు.సభకు ఎందుకు వెళ్లొద్దో.. అధినేతను నేరుగా పట్టుకుని అడగలేరు. అదే సమయంలో తమ నియోజకవర్గాల్లో ప్రజలకు సరైన జవాబు చెప్పలేరు. ఎందుకంటే ప్రతిపక్ష హోదా ఇవ్వలేదని, మైక్ 2 నిమిషాల్లోనే కట్ చేస్తారని చెప్పడం ఏమాత్రం ప్రజలు నమ్మే విషయాలుగా కనిపించడం లేదు. అసలు సభకు వస్తే కదా.. మైక్ ఎన్ని నిమిషాల్లో కట్ చేస్తారో తెలిసేది అన్న పాయింట్ కూడా వినిపిస్తున్నారు. ఓవరాల్ గా ఏ లెక్కన చూసినా? అసెంబ్లీకి హాజరుకాకపోవడం అనేది.. పార్టీకి పెద్ద దెబ్బ అని దిగులుపడుతున్న పరిస్థితి. పైకి మాత్రం జగన్ నిర్ణయాన్ని సమర్థిస్తున్నట్టు మాట్లాడుతున్నప్పటికీ.. అంతర్గతంగా మాత్రం నేతలంతా ఇదే అంశాన్ని చర్చించుకుంటున్నారట.గతంలో టీడీపీలో గెలిచిన 23మందిలో నలుగురు ఎమ్మెల్యేలు వైసీపీలో చేరిన తర్వాత మిగిలిన ఎమ్మెల్యేలను అసెంబ్లీ స్పీకర్ సభ నుంచి సస్పెండ్ చేసిన తర్వాత చంద్రబాబు ఒక్కరే.. అసెంబ్లీలో సింగిల్ గా ఉండి వైసీపీని ప్రశ్నించారని గుర్తుకు తెస్తున్నారు. ఆ నాడు వైసీపీకి చెందిన 151మంది ఎమ్మెల్యేలు ఒక పక్క.. చంద్రబాబునాయుడు మాత్రమే మరోపక్క నిలబడి వాయిస్ వినిపిస్తే? ఇప్పుడు 11 సీట్లతో ఉన్న వైసీపీ అసలు సభకే వెళ్లొద్దనుకోవడం కచ్చితంగా చారిత్రక తప్పు అవుతుందన్న వాయిస్ వినిపించుకుంటున్నారంటున్నారు. నిజానికి చంద్రబాబు సతీమణి గురించి సభలో తప్పుగా మాట్లాడడంతో ఆయన.. మళ్లీ సీఎం అయ్యాకే సభకు వస్తానని చెప్పారు.అయితే ఆ తర్వాత టీడీపీ ఎమ్మెల్యేలు సభకు వచ్చారు. ఆ కాంటెక్స్ట్ వేరు. అంతెందుకు మాజీ సీఎం జగన్ విషయమే చూద్దాం. 2014-2019 మధ్య 23 మంది వైసీపీ ఎమ్మెల్యేలను టీడీపీలో చేర్చుకోవడం, అందులో ఐదుగురిని మంత్రివర్గంలోకి తీసుకోవడంతో 2017 అక్టోబర్ 25న నిర్వహించిన వైఎస్సార్‌సీపీ శాసన సభాపక్ష సమావేశంలో జగన్.. ఇక తాను అసెంబ్లీకి వెళ్లనని, ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటానని ప్రకటించారు. అప్పటి నుంచి అసెంబ్లీకి వెళ్లని జగన్ 2019 ఎన్నికల్లో 151 ఎమ్మెల్యే సీట్లతో సీఎం అయిన తర్వాతే శాసన సభలో అడుగుపెట్టారు. ఇలా నిర్ణయం తీసుకోవడం మరో లెక్క. కానీ ఇప్పుడు సీన్ చూస్తే ఎవరూ ఏమీ అనలేదు. ఎవరూ ఎవర్ని చేర్చుకోలేదు. అయినా సరే సంబంధం లేని టాపిక్ లు తెరపైకి తెచ్చి సభ నుంచి తప్పుకోవాలని చూస్తున్నారన్న పాయింట్ ను కూటమి పార్టీలు వినిపిస్తున్నాయి.ఇక అసెంబ్లీకి వెళ్లకుండా.. మీడియా ముందే ప్రభుత్వాన్ని నిలదీస్తానంటూ జగన్ చెప్పిన మాటని కూడా తప్పుబడుతున్నారట ఆ పార్టీ నేతలు. ఒకవేళ మీడియా ముందు మాత్రమే నిలదీస్తానన్న జగన్.. అన్ని మీడియా సంస్థల్ని ఆ ప్రెస్ మీట్లకు పిలవకుండా కేవలం తనకు అనుకూలంగా ఉండే వారిని మాత్రమే పిలిచి మాట్లాడితే అది కూడా మైనస్ అవుతుందంటున్నారు. ప్రెస్ మీట్లో చెప్పదలుచుకున్న విషయం చెప్పడం కాదు.. ప్రశ్నలు అడిగితే చెప్పే పరిస్థితి కూడా ఉండాలన్న వాయిస్ ను అటు సొంత పార్టీ నేతలు, ఇటు ప్రత్యర్థి పార్టీ నేతలు వినిపిస్తున్నారు. సో ఏ లెక్కన చూసుకున్నా? సభకు వెళ్లొద్దని మాజీ సీఎం జగన్ తీసుకున్న నిర్ణయం అసలే కరెక్ట్ కాదన్న వాదనైతే వినిపిస్తోంది.

## అలాచేస్తే... ఇంటింటికి రూ.75,000





**రాంచీ:** సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకునే ప్రతి ఇంటికి కేంద్రం రూ.75,000 నుంచి రూ.80,000 ఇస్తుందని ప్రధాన నరేంద్ర మోదీ అన్నారు. సోలార్ ప్యానెల్స్ నుంచి ఉత్పత్తయ్యే విద్యుత్‌కు ఎలక్ట్రిసిటీ బిల్లు ఉండదని చెప్పారు. ఇంటి అవసరాలకు మించి ఉత్పత్తయ్యే విద్యుత్‌ను ప్రభుత్వం కొనుగోలుచేస్తుందని జార్?ండ్‌లో బుధవారంనాడు జరిగిన ఎన్నికల ర్యాలీలో మోదీ తెలిపారు.

**పాలకులు మీకేమిచ్చారు?**

కాంగ్రెస్, ఆర్జేడీ, జేఎంఎం చాలాకాలంగా ఈ ప్రాంతాన్ని పాలిస్తున్నాయని, అయినప్పటికీ సంథాల్ పరగణకు వారు ఇచ్చినది కేవలం వలసలు, పేదరికం, నిరుద్యోగమేనని ప్రధాని విమర్శించారు. ముఖ్యమంత్రి స్వయంగా ఈ ప్రాంతం నుంచే ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని, కానీ ప్రజలు మాత్రం పనుల కోసం వేరే రాష్ట్రాలకు వెళ్లిపోయారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లకు సంబంధించి అత్యంత ప్రమాదకరమైన ఉద్దేశాలతో ఉందని ఆయన విమర్శించారు. ఆయా వర్గాల హక్కులను బలహీనపరచేందుకు, చరమగీతం పాడేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని చెప్పారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ ఐక్యంగా నిలవాలని కోరారు. ఒకటిగా ఉంటేనే మీరంతా సురక్షితంగా ఉంటారని, దీనిపై అప్రమత్తం చేసేందుకే తాను ఇక్కడకు వచ్చానని చెప్పారు. జార్?ండ్ అసెంబ్లీ ఎన్నికల తొలివిడత పోలింగ్ బుధవారంనాడు జరిగింది. 43 నియోజకవర్గాల్లో పోలింగ్ జరుగగా, రెండవ విడతగా 38 నియోజకవర్గాల్లో నవంబర్ 23న పోలింగ్ జరుగుతుంది. దీంతో పోలింగ్ ముగుస్తుంది. నవంబర్ 23న ఎన్నికల ఫలితాలు వెలువడతాయి.

## మీ కాళ్లపై మీరు నిలబడండి..



మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్సీపీ అజిత్ పవార్ వర్గానికి సుప్రీంకోర్టు కీలక సూచనలు చేసింది. శరద్ పవార్ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన సర్వోన్నత న్యాయస్థానం అజిత్ పవార్ వర్గాన్ని ఉద్దేశించి.. మీ కాళ్లపై మీరు నిలబడడం నేర్చుకోండని చెప్పింది. ఎన్నికల్లో శరద్ పవార్ ఫొటోను ఉపయోగించొద్దని చెప్పింది. ఎందుకంటే రెండు పార్టీల మధ్య సైద్ధాంతిక విభేదాలున్నాయని చెప్పింది. శరద్ పవార్, అజిత్ పవార్ ఇద్దరూ కోర్టుకు వచ్చే బదులు ఎన్నికలపై దృష్టి సారించాలని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ ధర్మాసనం పేర్కొంది. శరద్ పవార్ ఫొటోలు, పాత, కొత్త వీడియో క్లిప్‌లను ఎన్నికల్లో ఉపయోగించవద్దని తన కార్యకర్తలకు చెప్పాలని అజిత్ పవార్ తరఫు న్యాయవాది బల్బీర్ సింగ్‌కు సుప్రీంకోర్టు చెప్పింది.

ఈ కేసు విచారణ సందర్భంగా అజిత్ పవార్, శరద్ పవార్ మధ్య వ్యత్యాసాన్ని అర్థం చేసుకున్న ప్రజలు తెలివైన వారని బెంచ్ పేర్కొంది. కానీ, ఈ ఏఐ యుగంలో వారు సైతం మోసపోవచ్చని చెప్పింది. ఈ కేసు విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. ఈ విషయమై శరద్ పవార్ వర్గం తరఫున పిటిషన్ దాఖలైంది. ఇందులో సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ మాట్లాడుతూ అజిత్ పవార్ వర్గానికి చెందిన ఎమ్మెల్సీ ఒకరు శరద్ పవార్ మద్దతు తెలిపే వీడియో క్లిప్‌ను వైరల్ చేశారన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు నవంబర్ 20న జరగనున్నాయి. 288 నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు నవంబర్ 23న జరుగనున్నది. కాంగ్రెస్, శివసేన, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీతో కూడిన ప్రతిపక్ష ఎంవీఏ కూటమి.. ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన, బీజేపీ, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీతో కూడిన మహాయుతి కూటమిని సవాల్ చేస్తూ రాష్ట్రంలో అధికారాన్ని చేజిక్కించుకోవాలని ప్రయత్నిస్తోంది.

## విజయసాయిరెడ్డికి ఎందుకంత ప్రేమ



**విశాఖపట్టణం :** టీడీపీ నేతలపై ఆ వైసీపీ నేతకు ఉన్నట్లుండి ఒక్కసారిగా ప్రేమ, ఆప్యాయత, అనురాగాలు చిగురించాయి. ఏకంగా ఆ నేతలకు సంఘీభావంగా ట్వీట్ కూడా చేశారు ఆ వైసీపీ నేత. వారికి అన్యాయం జరుగుతోంది.. నేను ఒప్పుకోననే రీతిలో ఆ నేత ట్వీట్ చేసిన తీరుకు సొంత పార్టీ నేతలే షాకయ్యారట. ఇంతకు ఆ నేత ఎవరో తెలుసా.. సాక్షాత్తు వైసీపీ నేత విజయసాయిరెడ్డి.మాజీ సీఎం జగన్ సొంత జిల్లా కడప. ఈ జిల్లాలో ఎన్నికల వేళ ప్రజలు ఇచ్చిన తీర్పు వైసీపీకి షాక్ అని చెప్పవచ్చు. ఉమ్మడి జిల్లా పరిధిలో కేవలం 3 ఎమ్మెల్యే సీట్లు మాత్రమే వైసీపీకి దక్కాయి. మిగిలిన సీట్లన్నీ టీడీపీ కూటమి సొంతమయ్యాయి. జిల్లా కేంద్రమైన కడప నియోజకవర్గం కూడా టీడీపీ వశమైంది. 2019 ఎన్నికలలో వైసీపీ క్లీన్ స్వీప్ చేయగా, 2024 ఎన్నికలకు మాత్రం టీడీపీ కూటమి హవా సాగింది. అయితే ఎంతైనా మాజీ సీఎం జగన్ స్వంత జిల్లా కావడంతో, ఈ ఫలితాలు కొంచెం వైసీపీకి మింగుడు పడని పరిస్థితి. ఊహించని ఫలితాలతో టీడీపీ ఈ జిల్లాలో కూడా జోష్ పెంచిందని చెప్పవచ్చు.తరుణంలో తాజాగా వైసీపీ నేత, ఎంపీ విజయసాయిరెడ్డి ఏకంగా కడప టీడీపీ నేతలకు మద్దతుగా ఓ ట్వీట్ చేశారు. ఆ ట్వీట్ ద్వారా తాను టీడీపీ నేతలకు మద్దతుగా ఉన్నట్లు చెప్పకనే చెప్పారు విజయసాయిరెడ్డి.ఇంతకు ఆ ట్వీట్ లో ఏముందంటే.. మాజీ సీఎం జగన్ స్వంత జిల్లా కడప జిల్లా టీడీపీ నేతలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, ఇటీవల ప్రకటించిన తిరుమల తిరుపతి దేవస్థానం కమిటీలో కూడా చోటు దక్కలేదని, అలాగే నామినేటెడ్ పదవుల్లో సరిపడా పదవులు లేకపోవడంతో కడప నుండి టీడీపీ, స్వంత నేతలను కూడా పక్కన పెడుతోందని విమర్శించారు. అంతేకాదు రెండు సంవత్సరాలలోగా తప్పనిసరిగా కడప టీడీపీ నేతలందరూ వైసీపీలో చేరడం ఖాయమంటూ జోస్యం చెప్పారు.ఈ ట్వీట్ ను చూస్తే కడప టీడీపీ నేతలను రెచ్చగొట్టే ధోరణిలో వైసీపీ ప్రయత్నిస్తుందని టీడీపీ నేతలు అంటున్నారు. ఎవరికి ఎప్పుడు ప్రాధాన్యత ఇవ్వాలన్నది తమ పార్టీ అధినేత అభిప్రాయమని, ఇటువంటి వాటిని తాము లెక్క చేసేది లేదంటున్నారు టీడీపీ నేతలు. ఏదిఏమైనా టీడీపీ నేతలపై విజయసాయి రెడ్డి ఆప్యాయత అనురాగాలు చూస్తుంటే, వైసీపీ చూపు కడప వైపే ఉందన్న అభిప్రాయం కూడా వ్యక్తం చేస్తున్నారు రాజకీయ విశ్లేషకులు.

గురువారం 14 నవంబర్ 2024
అగ్నిధార

# ఫోన్ ట్యాపింగ్ కేసు.. నలుగురు మాజీ ఎమ్మెల్యేలకు నోటీసులు

-మొదటిపేజీ తరువాయి

ఉన్నారు. ఈ కేసులో భాగంగా గురువారం విచారణకు హాజరు కానున్నారు లింగయ్య. ఫోరెన్సిక్ రిపోర్ట్ నివేదిక ఆధారంగా పోలీసులు నోటీసులు ఇచ్చారు. ఈ కేసులో నిందితులతో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు పలుమార్లు మాట్లాడారు. త్వరలో మరికొంత మంది రాజకీయ నేతలకు పోలీసులు నోటీసులు ఇవ్వనున్నారని సమాచారం.

ఏ క్షణమైనా స్వదేశానికి.. ఫోన్ ట్యాపింగ్ కేసులో భాగంగా ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావును భారత్‌కు రప్పించేందుకు పోలీసులు ప్రయత్నం కొనసాగిస్తున్నారని తెలిసింది. ఈ మేరకు ఇంటర్ పోల్‌కు రెడ్ కార్నర్ నోటీస్ చేరవేశారని వినిపిస్తోంది. ప్రభాకర్ రావు పాస్‌పోర్ట్ రద్దుకు సంబంధించి విదేశాంగ శాఖకు కూడా సమాచారం అందజేశారట. ఆయన్ను ఏ క్షణమైనా స్వదేశానికి రప్పించే అవకాశం ఉందని తెలుస్తోంది. ప్రభాకర్ రావును విచారిస్తే ఈ కేసులో కీలక పురోగతి ఉండే ఛాన్స్ ఉంది. అందుకే ఆ దిశగా పోలీసులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.

**బిగుస్తున్న ఉచ్చు**

రాష్ట్రాన్ని కుదిపేసిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం పోలీసు అధికారులకే పరిమితం అవుతుందని అనుకున్నారు. కానీ ఈ వ్యవహారంతో సంబంధాలు ఉన్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలకూ నోటీసులు జారీ అవడం ప్రకంపనలు రేపుతోంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని మునుగోడు ఉపఎన్నిక టైమ్‌లో విపరీతంగా ఫోన్ ట్యాపింగ్ చేశారని, గత సర్కారు దీనిపై బాగానే ఆధారపడిందని వినికిడి. అందుకే ఆ జిల్లా నేతల చుట్టూ ఉచ్చు బిగుస్తోందని తెలుస్తోంది. జిల్లాకు చెందిన చిరుమర్తి లింగయ్యతో పాటు మాజీ ఎమ్మెల్యేలు పైళ్ల



శేఖర్ రెడ్డి (భువనగిరి), బొల్లం మల్లయ్య యాదవ్ (కోదాడ)కు కూడా పోలీసులు నోటీసులు జారీ చేశారని సమాచారం. వీరిలో తొలుత చిరుమర్తికి నోటీసులు ఇచ్చారని తెలుస్తోంది. ఫోన్ ట్యాపింగ్ కేసు ఆసక్తికర మలుపులు తీసుకుంటోంది. ఉమ్మడి నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల చుట్టూ ఈ వ్యవహారం నడుస్తోంది. తాజాగా ఈ కేసులో ఈ రెండు జిల్లాలకు చెందిన నలుగురు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ అయ్యాయని తెలుస్తోంది. అందులో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కూడా ఉన్నారు. ఈ కేసులో భాగంగా గురువారం విచారణకు హాజరు కానున్నారు లింగయ్య. ఫోరెన్సిక్ రిపోర్ట్ నివేదిక ఆధారంగా పోలీసులు నోటీసులు ఇచ్చారు. ఈ కేసులో నిందితులతో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు పలుమార్లు మాట్లాడారు. త్వరలో మరికొంత మంది రాజకీయ నేతలకు పోలీసులు నోటీసులు ఇవ్వనున్నారని సమాచారం.

**ఏ క్షణమైనా స్వదేశానికి..**

ఫోన్ ట్యాపింగ్ కేసులో భాగంగా ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావును భారత్‌కు రప్పించేందుకు పోలీసులు ప్రయత్నం కొనసాగిస్తున్నారని తెలిసింది. ఈ మేరకు ఇంటర్ పోల్‌కు రెడ్ కార్నర్ నోటీస్ చేరవేశారని వినిపిస్తోంది. ప్రభాకర్ రావు పాస్‌పోర్ట్ రద్దుకు సంబంధించి విదేశాంగ శాఖకు కూడా సమాచారం అందజేశారట. ఆయన్ను ఏ క్షణమైనా స్వదేశానికి రప్పించే అవకాశం ఉందని తెలుస్తోంది. ప్రభాకర్ రావును విచారిస్తే ఈ కేసులో కీలక పురోగతి ఉండే ఛాన్స్ ఉంది. అందుకే ఆ దిశగా పోలీసులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.

**బిగుస్తున్న ఉచ్చు**

రాష్ట్రాన్ని కుదిపేసిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం పోలీసు అధికారులకే పరిమితం అవుతుందని అనుకున్నారు. కానీ ఈ వ్యవహారంతో సంబంధాలు ఉన్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలకూ నోటీసులు జారీ అవడం ప్రకంపనలు రేపుతోంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని మునుగోడు ఉపఎన్నిక టైమ్‌లో విపరీతంగా ఫోన్ ట్యాపింగ్ చేశారని, గత సర్కారు దీనిపై బాగానే ఆధారపడిందని వినికిడి. అందుకే ఆ జిల్లా నేతల చుట్టూ ఉచ్చు బిగుస్తోందని తెలుస్తోంది. జిల్లాకు చెందిన చిరుమర్తి లింగయ్యతో పాటు మాజీ ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్ రెడ్డి (భువనగిరి), బొల్లం మల్లయ్య యాదవ్ (కోదాడ)కు కూడా పోలీసులు నోటీసులు జారీ చేశారని సమాచారం. వీరిలో తొలుత చిరుమర్తికి నోటీసులు ఇచ్చారని తెలుస్తోంది.

# గులాబీ పార్టీ.... ప్రాంతీయమా... జాతీయమా...

-మొదటిపేజీ తరువాయి

ఆ పార్టీ అధినేత కేసీఆర్ జాతీయ పార్టీగా మార్చిన సంగతి కేటీఆర్ విస్మరించరా లేక ప్రాంతీయ పార్టీ వాదమే బీఆర్ఎస్ ను తిరిగి బలపేతం చేస్తుందన్న వ్యూహంతో మాట్లాడుతున్నారా అన్న గందరగోళంపార్టీ శ్రేణుల్లో వ్యక్తమవుతోంది. ఇది ఇలా ఉండగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఏకైక లక్ష్యంగా కేసీఆర్ 2001, ఏప్రిల్ 27న హైదరాబాద్‌లోని కొండా లక్ష్మణ్ బాపూజీ నివాసమైన జలదృశ్యంలో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని స్థాపించారు. దేశంలో గుణాత్మక మార్పు తీసుకోస్తామంటూ 2022 అక్టోబరు 5న నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర సమితి సర్వసభ్య సమావేశంలో పార్టీ పేరును భారత్ రాష్ట్ర సమితిగా మారుస్తూ తీర్మానించారు. 2022 డిసెంబరు 22న తెలంగాణ శాసనసభ, తెలంగాణ శాసనమండలిలో తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) ను భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) గా మారుస్తూ బులెటిన్ జారీ చేసింది. 2023 జనవరి 2న అవశేష ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పార్టీ తన స్థానిక విభాగాన్ని సృష్టించింది. మహారాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ పోటీ చేసింది. పలువురు జాతీయ, ప్రాంతీయ పార్టీల నాయకులతో ఖమ్మంలో బీఆర్ఎస్ ఆవిర్భావ సభ నిర్వహించారు. ఆప్ కీ బార్ కిసాన్ సర్కార్ నినాదంతో దేశ రాజకీయాల్లో గుణాత్మక మార్పు తెస్తామని, భూకంపం పుట్టిస్తామంటు కేసీఆర్ గర్జించారు. పార్టీ మార్పు తర్వాతా మునుగోడు ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ తొలి విజయం సాధించింది. అనంతరం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఊహించని విధంగా ప్రతిపక్ష పార్టీగా అవతరించింది. పార్లమెంటు ఎన్నికల్లో ఒక్క స్థానం గెలవకపోగా, పలుచోట్ల మూడో స్థానానికి




పరిమితమైంది. ఈ ప్రభావంతో పొరుగు రాష్ట్రాల్లో విస్తరణపై కేసీఆర్ ప్రస్తుతం ఆసక్తి చూపడం లేదు. గతంలో అధికారంలో ఉండగా కేసీఆర్ కలిసిన...లేక ఆయనను కలిసిన ఇతర రాష్ట్రాల సీఎంలు, మాజీ సీఎంలు, జాతీయ, ప్రాంతీయ పార్టీల నాయకులలో ఒక్కరు కూడా అధికారం పోయాక ఆయన దరికి రాలేదు. దీంతో జాతీయ రాజకీయాల్లో కేసీఆర్ ఒంటరిగా మిగిలారు. అటు పార్టీ శ్రేణులు, నాయకులు కూడా తమకి బీఆర్ఎస్ పేరు కలిసి రాలేదని.. పార్టీ పేరును తిరిగి తెలంగాణ రాష్ట్ర సమితిగా మార్చాలని డిమాండ్ చేయడం మొదలుపెట్టారు. పార్లమెంటు ఎన్నికల్లోనూ కేటీఆర్, హరీష్ రావులు ప్రాంతీయ పార్టీ బీఆర్ఎస్ తోనే తెలంగాణ ప్రయోజనాలు సాధ్యమవుతాయంటూ తిరిగి ప్రాంతీయ పార్టీ వాదాన్ని వినిపించారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ మళ్లీ టీఆర్ఎస్ గా మారబోతుందన్న ప్రచారం బలపడింది. ఈ క్రమంలో ఢిల్లీ వేదికగా కేటీఆర్ మరోసారి బీఆర్ఎస్ పార్టీ ప్రాంతీయ పార్టీ అనేలా చేసిన వ్యాఖ్యలు అసలు బీఆర్ఎస్ పార్టీ జాతీయ పార్టీనా ప్రాంతీయ పార్టీనా అన్న గందరగోళాన్ని గులాబీ కేడర్ లో తిరిగి రగిలించాయి.

# తూతూ మంత్రంగా సర్వే

-మొదటిపేజీ తరువాయి

వివరాలను కూడా చెప్పేందుకు ముందుకు రావడం లేదు. ఆస్తుల వివరాలను తీసుకుని మీరు ఏం చేసుకుంటారన్న ప్రశ్నలు ప్రజల నుంచి వస్తున్నాయి. కొందరయితే నేరుగా తాము ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పేది లేదని ఖరాఖండిగా చెప్పేస్తున్నారు. మరికొందరు మాత్రం సమాధానాలను దాటవేసేందుకు ఎక్కువగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ సమగ్ర సర్వే కారణంగా తమకు ప్రస్తుతం అందుతున్న సంక్షేమ పథకాలు అందకుండా పోతాయోమోనన్న భయం ప్రజల్లో ఎక్కువగా కనిపిస్తుంది. అదేసమయంలో రేషన్ కార్డులను కూడా తొలగిస్తారన్న ప్రచారంతో పూర్తి సమాచారం చెప్పేందుకు ప్రజలు ముందుకు రావడం లేదు. ఒకటి కాదు రెండు కాదు.. 75 ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సి ఉంది. బీసీ డిక్లరేషన్ అయితే తమకు ఈ సర్వే వల్ల ఏం లాభం అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. నవంబరు 6వ తేదీ నుంచి కులగణన సర్వేచేపట్టినా ఇప్పటి వరకూ పెద్దగా సర్వే ముందుకు సాగకపోవడానికి ప్రధాన కారణం బీసీ కులగణన చేపడితే తమ వివరాలను ఎందుకు సేకరిస్తున్నారన్న ప్రశ్నలకు ఎన్యుమరేటర్లకు సమాచారం ఇవ్వడానికి నిరాకరిస్తున్నారు. ఇరవై ఆరు రోజుల పాటు ఈ సర్వే కొనసాగుతుందని తెలిసినప్పటికీ ప్రజలు ముందుకు రాకపోవడానికి ప్రధాన కారణం తమకు ఏమాత్రం లాభం లేనిసర్వేకు ఎందుకు సహకరించాలని ప్రజలు కోరుతున్నారు. కులగణన అంటూ ప్రభుత్వం.. అయితే అన్ని వివరాలు ఎందుకని ప్రజలు.. ఇలా తెలంగాణ సర్కార్ చేపట్టిన సర్వేకు కష్టాలు తప్పడం లేదు. కులగణన పేరుతో కుటుంబ సభ్యులకు సంబంధించిన వివరాలు అడగడంపై పబ్లిక్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సర్వేపై ప్రజల్లో చాలా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సర్వే కోసం రూపొందించిన ఫార్మాట్ విషయంలో అభ్యంతరాలు తెలుపుతున్నారు జనాలు. సర్వే ఫామ్‌లో నేరుగా 56 ప్రశ్నలు ఉన్నాయి. సబ్‌గా టైటిల్‌గా ఉన్న ప్రశ్నలు లెక్కిస్తే 70కి పైగా అవుతున్నాయి. ఈ ప్రశ్నల్లో చాలావరకు వ్యక్తిగత సమాచారాన్ని అడగటంపై ప్రజలు డౌట్స్ వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఆస్తులు..ఉద్యోగస్తుల జీతభత్యాలకు సంబంధించిన ప్రశ్నలు ఉండటంపై పబ్లిక్ మండిపడుతున్నారు. అన్ని వివరాలు ఎందుకు ఇవ్వాలంటూ ఎన్యుమరేటర్లను ప్రశ్నిస్తున్నారు. పూర్తిగా కాన్ఫిడెన్షియల్‌గా ఉండే ఆస్తులను ఎలా బహిర్గతం చేస్తామంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆస్తులు, జీతభత్యాల వివరాలను పూర్తిగా చెప్తే ఏమవుతుందో అని భయం వెంటాడుతోంది. మరోవైపు ఈ పూర్తి సమగ్ర సమాచారంతో..ప్రభుత్వ సంక్షేమ పథకాలకు కోత విధిస్తారేమోనని అనుమానం వ్యక్తమవుతోంది. వృద్ధాప్య పెన్షన్లు, రేషన్ కార్డులకు అనర్హత విధిస్తారేమోనన్న ఆందోళనలో ఉన్నారు జనం. అందుకే సర్వే విషయంలో ప్రజల నుంచి అంత సానుకూలత వ్యక్తం కావడం లేదనే టాక్ వినిపిస్తోంది. గతంలో చేసిన సమగ్ర కుటుంబ సర్వే వివరాలు ఉండగానే మళ్లీ కొత్తగా సర్వే చేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఒకవేళ కుల సర్వేనే చేయాలనుకుంటే ఈ వ్యక్తిగత ఆదాయానికి సంబంధించిన ప్రశ్నలు ఏంటి అంటూ నిలదీస్తున్నారు. కులగణన పేరుతో చేస్తున్న ఇంటింటి సర్వేపై ప్రజల నుంచి భిన్నమైన వాదన వినిపిస్తుండటంతో సర్కారు పెద్దలు రంగంలోకి దిగుతున్నారు. బీసీ సంక్షేమ శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా రంగంలోకి దిగి సర్వే పట్ల ప్రజలు అనుమానం పడాల్సిన అవసరం లేదంటూ భరోసా కల్పించే ప్రయత్నం చేశారు. మంత్రి హుస్నాబాద్ పట్టణంలో ఎన్యుమరేటర్స్‌తో కలసి స్వయంగా సర్వేలో పాల్గొని వివరాలు నమోదు చేశారు. ప్రజా ప్రతినిధులు ఇంటింటి కుటుంబ సర్వేలో భాగస్వామ్యులు కావాలని మంత్రి పొన్నం పిలుపునిచ్చారు. సర్వే ద్వారా మీ కుల బలమెందో తెలిస్తే సమగ్ర అభివృద్ధికి ప్రణాళిక వేయడానికి అవకాశం ఉంటుందని సర్వేకు సహకరించాలని కోరుతున్నారు. ఈ సమగ్ర సర్వే ద్వారా ఎవరెంతో వారికంత ఆలోచనలతో తేడాలు సరిచేయడానికి ఉపయోగపడుతుందని చెప్తున్నారు. ప్రభుత్వం వివరణ ఎలా ఉన్నా.. ప్రజలు మాత్రం ఎన్యుమరేటర్లకు అన్ని వివరాలు చెప్పడం లేదు. కొందరు అయితే కనీస వివరాలు ఇచ్చేందుకు కూడా ఆసక్తి చూపడం లేదు. ఉద్యోగాలు, జీతాలు, అకౌంట్ నెంబర్లు, ఆస్తుల వివరాలు అడగటం వెనక ఏదో కహాని ఉందని మండిపడుతున్నారు. ఇచ్చిన హామీలనే అమలు చేయకుండా ఇప్పటికే వస్తున్న పథకాలకు కోత పెట్టే కుట్ర జరుగుతుందంటూ జనం తిట్లదండకం అందుకుంటున్నారు. వ్యక్తిగత ఆస్తులు ఆదాయం వంటి అంశాలను సర్వే నుంచి పక్కన పెట్టాలని కోరుతున్నారు. ప్రభుత్వ పెద్దలు చెబుతున్న మాటలను కూడా ప్రజల్లో పెద్దగా పరిగణలోకి తీసుకోవడం లేదట. ఎన్యుమరేటర్లు అడిగిన ప్రశ్నలకు ఇష్టమనిపిస్తే సమాధానం చెప్తున్నారట. లేకపోతే లైట్ తీసుకుంటున్నారట. కొందరు అయితే అన్ని వివరాలు ఇస్తున్నారు. ఇదేంటి సర్వే అన్నప్పుడు అందరి దగ్గర అన్ని వివరాలు తీసుకోవాలి కదా. కొందరు వివరాలు ఇవ్వడం లేదు. మరికొందరి దగ్గర అన్ని వివరాలు తీసుకుంటున్నారు ఇదెక్కడ లెక్క అంటూ పబ్లిక్ అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సర్వే కష్టాలను ప్రభుత్వం ఎలా అధిగమిస్తుందనేదే ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

## కలెక్టర్‌పై కావాలనే బీఆర్ఎస్ శ్రేణులాడి



గచర్లలో కావాలనే కుట్రపూరితంగా కలెక్టర్‌పై బీఆర్ఎస్ శ్రేణులు దాడి చేశాయని తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... వెనుకబడిన కొడంగల్‌ను అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారన్నారు. తెలంగాణ పారిశ్రామికంగా అభివృద్ధి సాధిస్తేనే ప్రపంచంతో పోటీ పడగలదన్నారు. పరిశ్రమలు రావాలంటే భూసేకరణ జరగాలని, అందుకే పరిశ్రమలు పెద్ద ఎత్తున తీసుకువచ్చి యువతకు ఉపాధి కల్పిస్తామన్నారు. ఫార్మా సిటీ కోసం భూమి కోల్పోతున్న రైతుల బాధను తాము అర్థం చేసుకోగలమన్నారు. అందుకే వారికి మెరుగైన ప్యాకేజీతో పాటు పరిశ్రమలో ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఇళ్లు కోల్పోతున్న వారికి మంచి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. అయినప్పటికీ బీఆర్ఎస్ నాయకులు అమాయక గిరిజనులను రెచ్చగొట్టి కలెక్టర్‌పై దాడికి ఉసిగొల్పారని మండిపడ్డారు. కలెక్టర్, అధికారులపై దాడిని తాము ఖండిస్తున్నామన్నారు. దాడులు సమస్యలకు పరిష్కారం కాదని గుర్తించాలన్నారు. తమది ఇందిరమ్మ రాజ్యమని, భావవ్యక్తీకరణకు స్వేచ్ఛ ఉందన్నారు. తెలంగాణకు పరిశ్రమలు రావడం బీఆర్ఎస్‌కు ఇష్టం లేనట్లుగా ఉందని, అందుకే ఇలాంటి దాడులకు పాల్పడుతోందని ధ్వజమెత్తారు. అధికారులపై దాడులు చేస్తే వెనక్కి తగ్గుతామని భావిస్తున్నారేమో... కానీ అలా జరగదని స్పష్టం చేశారు. వారి కోసం అమాయక ప్రజలు నష్టపోవాలా? అని ప్రశ్నించారు. ఉద్యమం సమయంలో కూడా అమాయకులను రెచ్చగొట్టి ప్రాణాలు తీశారని ఆరోపించారు.

## అల్లుడి కంపెనీ కోసం.. రైతులపై రేవంత్ రెడ్డి దౌర్జన్యాలు..!



**హైదరాబాద్ :** తన అల్లుడి కంపెనీ కోసమే రైతులపై సీఎం రేవంత్ రెడ్డి దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. రేవంత్ ఆదేశాలతో కొడంగల్ రైతులను అరెస్ట్ చేసి చిత్రహింసలు పెట్టిన పోలీసులు.. రిమాండ్‌కు తరలిస్తుంటే రైతులు నడవలేకపోయారని కేటీఆర్ తెలిపారు. కొడంగల్‌లో ప్రజల తిరుగుబాటు, పట్నం నరేందర్ రెడ్డి అరెస్ట్ అంశం, రాష్ట్రంలో భూసేకరణ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న దురాగతాలపై తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ప్రెస్ మీట్ నిర్వహించారు.

రైతులకు మెడికో లీగల్ పరీక్షలు వెంటనే చేయాలి.. ప్రభుత్వ వ్యవస్థ మీద నమ్మకం లేదు కాబట్టి ప్రైవేట్ డాక్టర్లతో పరీక్షలు నిర్వహించాలని మేజిస్ట్రేట్‌ను కేటీఆర్ కోరారు. ముఖ్యమంత్రి సోదరుడు తన్ని తీసుకుంటామని రైతులను బెదిరించిన ఆడియో ఉంది. ఫార్మా విలేజ్ వద్దని కొడంగల్ రైతులు సీఎం ను, మమ్మల్ని, బీజేపీ వాళ్లను కూడా కలిశారు. కొడంగల్ రగలుతుండటానికి ఈ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆనాలోచిత నిర్ణయాలే కారణం. రోమ్ నగరం తగలబడుతుంటే ఫిడేల్ వాయించిన చందంగా ఉంది ఈ ప్రభుత్వం తీరు అని కేటీఆర్ మండిపడ్డారు.

సొంత నియోజకవర్గంలో రైతులు అరెస్ట్ అవుతుంటే సీఎం రేవంత్ రెడ్డి మహారాష్ట్రలో ప్రచారానికి వెళ్లాడు. జాతీయ కాంగ్రెస్ నేతలకు తాబేదారుగా వ్యవహరిస్తూ ఇక్కడ పాలన గాలికి వదిలేశాడు. పట్నం నరేందర్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేయలేదు కిడ్నాప్ చేశారు. ఆయనేమైనా బందిపోటా? భూసేకరణ పేరుతో ఎస్సీ, ఎస్టీ, పేద బీసీల భూములను రేవంత్ రెడ్డి తన అనుచరులు, కుటుంబ సభ్యులకు ఇచ్చి రియల్ ఎస్టేట్ దందా చేసే ప్రయత్నం చేస్తున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

కొడంగల్‌లో ఇంటర్నెట్‌ను బంద్ పెట్టారు. అసలు ఇంటర్నెట్ బంద్ చేయటానికి వీలు లేదు. ఏ విధంగా పట్నం నరేందర్ రెడ్డిని అరెస్ట్ చేస్తారు. రైతులను లాక్కొని అర్ధరాత్రి పూట అరెస్ట్ చేశారు. ఇంట్లో వేడుకలు, కార్యక్రమాలు ఉన్నప్పటికీ రైతులను అరెస్ట్ చేసి వాళ్లను ఇబ్బంది పెట్టారు. ఇది పేదలను ఇబ్బంది పెడుతున్న ప్రభుత్వం. ఇది ఊరికే నేను చెప్పటం లేదని కేటీఆర్ పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి అల్లుడికి చెందిన మ్యాక్స్ బీఎన్ కంపెనీ విస్తరణ కోసమే రైతుల భూములను తీసుకుంటున్నారు. అన్నం శరత్ అనే వ్యక్తి కూడా ఉన్నాడు. ఆయన మెడికవర్ హాస్పిటల్ ఓనర్. మెడికవర్ హాస్పిటల్ ఓవర్ అన్నం శరతే. ఆయన అల్లుడు, రేవంత్ రెడ్డి అల్లుడు ఇద్దరు ఒకే సంస్థలో డైరెక్టర్లు. వాళ్లిద్దరి కోసమే ఫార్మా విలేజ్ పేరుతో అక్రమాలు చేసేందుకు ముఖ్యమంత్రి కుట్ర చేస్తున్నాడు. బెంగళూరులోనూ మెడికవర్ హాస్పిటల్‌ను అక్కడి డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ప్రారంభించారని కేటీఆర్ గుర్తు చేశారు.

## పోరుబాటలో గులాబీ నేతలు

**కరీంనగర్ :** ఉద్యమాల ఖిల్లా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బిఆర్ఎస్ ప్రజా సమస్యలపై పోరుబాట పట్టింది. ఎక్కడికక్కడ కాంగ్రెస్ సర్కార్ తీరును ఎండగట్టే పనిలో నిమగ్నమయ్యింది. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో స్థానిక సమస్యలపై సమరశంఖం పూరించారు. దళిత బంధు రెండో విడత నిధులు వెంటనే విడుదల చేయాలని హుజురాబాద్ లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దళితులతో కలిసి రెండు రోజుల క్రితం ఆందోళనకు దిగారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులకు బిఆర్ఎస్ తో పాటు దళితులకు మధ్య జరిగిన తోపులాటలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి గాయాలపాలయ్యారు. ఈనెల 20 లోగా దళిత బంధు రెండో విడత నిధులు విడుదల చేయకుంటే రణరంగమే సృష్టిస్తామని హెచ్చరించారు. రైతు సమస్యలపై కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మహా పాదయాత్ర చేపట్టారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని, ఎన్నికల ముందు కాంగ్రెస్ రైతులకు ఇచ్చిన హామీలన్నీ తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కోరుట్ల నుంచి జగిత్యాల వరకు పాదయాత్ర నిర్వహించారుపాదయాత్రలో ఎమ్మెల్యే సంజయ్ తో పాటు పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు. సంజయ్ కి సంఘీభావంగా పాదయాత్రలో మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు హరీష్ రావు, గంగుల కమలాకర్, వేముల ప్రశాంత్ రెడ్డి, కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ ఎల్ రమణ పాల్గొని ప్రభుత్వ తీరును నిరసిస్తూ రైతు సమస్యలపై ఏకరువు పెడుతూ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని, ఎకరాకు 15 వేల చొప్పున రైతు బంధు ఇవ్వాలని, రైతుల పండించిన అన్ని పంటలకు బోనస్ 500 చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం మాటలకే పరిమితం కాకుండా రైతు సమస్యలపై దృష్టి పెట్టి అన్నదాతలకు వెన్నుదన్నుగా నిలవాలని డిమాండ్ చేశారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రోడ్డు వెడల్పులో భాగంగా కూల్చి వేసిన ఇళ్ళకు, దుకాణాలకు పరిహారం ఇవ్వాలని రామగుండంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఒకరోజు నిరాహార దీక్ష చేపట్టారు. అభివృద్ధికి తాము వ్యతిరేకం కాదని... గోదావరిఖని, ఎన్టీపీసీ లో రోడ్డు వెడల్పులో ఇళ్ళు, దుకాణాలు కోల్పోయిన వారికి తగిన పరిహారం చెల్లించి ప్రత్యామ్నాయ ఉపాధి మార్గం

## సంపాదకీయం

# కులగణన భవితకు మార్గం

దేశ భవిష్యత్తుకు మార్గ నిర్దేశం చేసేదే కుల గణన. ఇది దేశ అభివృద్ధికి తోడ్పడుతుంది. ప్రభుత్వం 50% రిజర్వేషన్ పరిమితిని ఎత్తివేసి పేదలను, వెనుకబడిన కులాలను వృద్ధి ప్రక్రియలతో మమేకం చేయాలి. కుల గణనను పేదరిక కోణం నుంచి చూడాలి. అప్పుడు ఎవరికీ ఏమీ అభ్యంతరం ఉండదు. కులగణన వలన అందరి అభివృద్ధికి మార్గం ఏర్పడుతుంది. నిరుపేద వర్గాలకు వారి జనాభా దామాషా ప్రకారం సంపద, ఉద్యోగం, రాజకీయ అవకాశాల్లో వారి వాటా వారికి దక్కినప్పుడు దేశ అభివృద్ధి అందరిదీగా ఉంటుంది. అనేక గణాంక వివరాల ప్రకారం, కుల సంఘాల ప్రకారం దేశంలో 80% జనాభా ప్రభుత్వ రాయతీలతో అభివృద్ధికి రావాలని తాపత్రయపడుతున్నారు. లోపభూయిష్టమైన వృద్ధి ఫలితం ఇది. ప్రభుత్వ ఉద్యోగాలు ఘనంగా తగ్గిపోయాయి. పేదరికం పెరిగిపోయింది. కులాల గణాంకాలు తెలియకపోతే పేదరికం. నిరుద్యోగాన్ని అంచనా వేయలేము. అందుకే కుల గణన తెలంగాణలోనే కాకుండా దేశమంతటా నిర్వహించడమే ఈ సమస్యకు పరిష్కారం. చక్రవ్యూహంలో చిక్కుకున్న అభిమన్యుడు లాగా నేడు ప్రభుత్వాల గతి ఉంటోంది. ఇటు రాజ్యాంగం, అటు ప్రజాస్వామ్యం వైఫల్యంతో దేశంలో 80 శాతం మంది తమను ఆదుకోవాలని అంటున్నారు. ప్రజల ఈ దుస్థితిని మార్చాలి. కులం వర్గం ఒకటిగా ఉన్న మన సమాజాన్ని సమ సమాజంగా ఎలా మార్చేది? నిలువునా చీలిన సమాజాన్ని సమాంతర పరిచేది ఎవరు? కులాల సామాజిక ఆర్థిక స్థితిగతులు తెలియకుంటే ప్రభుత్వాలు చేపట్టే పథకాలు ఉపాధి అవకాశాలు ఎలా పేదలకు చేరుతాయి? 78 వసంతాల స్వాతంత్ర్య భారతావనిలో ఏ కులం వారు ఏ మేరకు ఆర్థికంగా, రాజకీయంగా సామాజికంగా అభివృద్ధి చెందారు? అసలు అభివృద్ధిలో పాలుపంచుకున్నారా? లేదా అని తెలుసుకోవడం తక్షణావసరం. కులాల గణాంకాలు తెలియకపోతే పేదరికం నిరుద్యోగాన్ని అంచనా వేయలేము. ఇంకా కొన్ని కులాలే సమాజాన్ని శాసిస్తు న్నాయన్న వాదన వాస్తవం అవునా కాదా తేల్చకపోతే సమాజం సంఘర్షణకు లోనై దేశం అస్తవ్యస్తమైపోయే ప్రమాదం ఉంది. దేశ ప్రజల సామాజిక ఆర్థిక స్థితిగతులు తెలుసుకోవాలంటే ఎస్సీ, ఎస్టీ జన గణన మాదిరిగానే మిగతా కులాల జనాభా లెక్కల సేకరణ కూడా జరగాల్సి ఉంది. దేశంలోని సుమారు 65 శాతం జనాభా 35 ఏళ్ల లోపు వారు. వీరికి నిరుద్యోగం చదువుకు తగిన ఉద్యోగం లేకపోవడం ప్రధాన సమస్యలు దేశంలో సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామనే వాగ్దానం ఆసరాగా 2014లో బీజేపీ అధికారంలోకి వచ్చింది కానీ అలా జరగలేదు. దేశంలో నిరుద్యోగం పరిష్కారానికి వృద్ధిరేటు పెంపుదలకు దారి ఏమిటో చర్చ ముమ్మరంగా కొనసాగుతూనే ఉంది. నేడు దేశంలో ఆర్థిక వృద్ధి కొందరిదిగానే ఉంది. అది అందరిదీ కావాలంటే కులగణన చేసి పేదలను గుర్తించి వారిని వృద్ధి ప్రక్రియలో మమేకం చేయాలి గాని ఉచితాలతో నోరు ఊరించే వారి భవిష్యత్తును నిర్వీర్యం చేయకూడదు. కుల వ్యవస్థ వివక్ష వల్లే దేశంలో అసమానతలు ఉన్నాయి. అసమానతల వలన ప్రజల కొను గోలు శక్తి అత్యల్ప స్థాయిలో ఉంది. దీని వలన వృద్ధి ప్రక్రియ పురోగమనంలో లేదు. ఇది దేశ భవిష్యత్తుకు మార్గ నిర్దేశం చేస్తుంది. అలాగే దేశ జనాభాలో 50 శాతానికి పైగా ఉన్న వృత్తి కులాల జనాభా ఎంతో, వారి స్థితిగతులు ఏమిటో జనాభాలో అత్యధికంగా ఉన్నా, అధికారంలో మాత్రం తమ వాటా దక్కకపోవడంలోని అంతరం ఏమిటో, ఈ దోపిడీ అంతు తేల్చాలంటే కులాల వారీగా సమగ్ర జనగణన సేకరణ అత్యంత ఆవశ్యంగా గుర్తించాలి. లేకపోతే ప్రభుత్వాలు అగ్ర వర్ణాల ప్రభుత్వాలుగా మిగిలిపోతాయి. ఏ కులం ప్రజలు తాము అభివృద్ధి చెందలేదని వాపోతున్నారో తెలుసుకుని చేయూతనివ్వాలి. అంతేగాని కులాల మధ్య చిచ్చు పెట్టే రిజర్వేషన్ రాజకీయాలతో రాజకీయ పదవులకు పాలకులు ఆశపడితే సమాజం సంఘర్షణకు లోనై శాంతిభద్రతలు లోపించి అభివృద్ధి కుంటుపడుతుంది. మానవ అభివృద్ధి అంటే అన్ని కులాల అభివృద్ధి ముఖ్యమే కదా. రాజ్యాంగ పదవులలో ఉన్నవారు కులాల పెద్దలుగా ఉండక సామాజిక పెద్దలుగా ఉండాలి. కుల రాజకీయాలు చేయకూడదు. కొన్ని కులాలను వెనుకబడిన తరగతులు చేర్చడం, మరలా తీసేయడం వల్ల వారు అధోగతి పాలయ్యారు. దేశంలో ఎవరి దగ్గర ఎంత ఆర్థిక వనరులు ఉన్నాయో తేలాలి. కొన్ని సర్వేల ప్రకారం మన దేశంలో ఉన్నత ఆదాయ వర్గాలకు చెందిన ఒకే ఒక శాతం చేతిలో 40 శాతం పైగా సంపద ఉన్నది. ఇలాంటి అసమానతలు తొలగించాలంటే దేశ సంపద అందరికీ చెందాలంటే రిజర్వేషన్ పరిమితి 50% తొలగించి పేదలకు అందే విధంగా రిజర్వేషన్లు పెంచి తద్వారా దేశాభి వృద్ధిలో అందరూ పాలుపంచుకునే విధంగా ఉండాలి. లేనియెడల సాంఘిక సంఘర్షణకు దారితీస్తుంది. ప్రభుత్వాలు జాగ్రత్తగా రాజ్యాంగ పరిమితులకు లోబడి ముందుగా నిరుపేదలు ఎవరో తేల్చాలి. ఇప్పటివరకు జరిగిన అభి వృద్ధిలో బాధితులు ఎవరో తేల్చాలి వారికి భవిష్యత్తు భరోసా కల్పించాలి. అదే దేశాభివృద్ధి అజెండాగా ఉండాలి. కులగణన లెక్కల సేకరణ కాకూడదు. సమ సమాజం వైపు దేశాన్ని నడిపించేదిగా కులగణన దోహదపడాలి. దేశ అభివృద్ధిలో ఎవరు పాలుపంచుకుంటున్నారో లేరో తెలిసేది కుల గణనలతోనే అని ఎప్పటినుంచో ఎందరో చెబుతుంటే ప్రభుత్వాలు తాత్సారం ఎందుకు చేస్తున్నాయి? దేశంలో ఎవరు ఏ మేరకు స్వదేశీ పాలనలో అభివృద్ధి ఫలాలు అందుకున్నారు? ఎవరు అభివృద్ధిలో సమ్మిళితమైనారు. అభివృద్ధి ఫలాలు ఎవరు పొందలేకపోయారు? ఇలాంటి వాటిని అంచనా వేయడానికి కులాలవారీగా జనాభా సేకరణ దేశంలో అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు చేపడితే దేశ ప్రజల ఆర్థిక పరిస్థితి తెలుసుకునేందుకు వీలవుతుంది. విభజించు పాలించు విధానంతో కులాల మధ్య చిచ్చు పెడుతూ, మతాల మధ్య చిచ్చుపెడుతూ పాలన సాగించే విధానానికి స్వస్తి చెప్పి కుల, జనగణ సేకరణను చేపట్టడం ప్రభుత్వాల తక్షణ కర్తవ్యం. కులం అనేది సామాజిక వర్గం అది వెనకబడిపోతే ఆర్టికల్ 16 (4) ప్రకారం ప్రభుత్వం వెనుకబడిన కులంగా ప్రకటించాలి ఆర్టికల్ 15(4), 15(5) ప్రకారం సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన వారిని గుర్తించి వారికి ప్రభుత్వాలు సహాయ సహకారం అందించి అభివృద్ధి పరచాలి.

# సాగునీటి వివక్షపై గళమెత్తిన విద్యాసాగర్



వలస పాలకుల స్వార్థ పాలనలో, సాగు నీటి రంగంలో జరిగిన అన్యాయాలు, ప్రాజెక్టుల్లో మోసంపై గణాంకాలతో తెలంగాణ జాతిని జాగృతం చేసిన గొప్ప వ్యక్తి విద్యాసాగర్ రావు. తెలంగాణకు నీటి విషయంలో జరిగిన మోసం, ప్రాజెక్టులపై జరిగిన అన్యాయంపై విద్యాసాగర్‌రావు చేసిన పోరాటం, అధ్యయనం అనన్య సామాన్యం. సాగునీటి రంగలో నిపుణులైన విద్యాసాగర్ రావు ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు నీటి కేటాయింపుల విషయంపై జరిగిన అన్యాయంపై ఎలుగెత్తి చాటారు. నీటిపారుదల శాఖలో వివిధ పదవులలో, హోదా లలో పని చేసిన ఆయన, టీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి కేసీఆర్‌కు ప్రాజెక్టులు, నీటి కేటాయింపులపై ఎప్పటికప్పుడు సమాచారం, సలహాలు ఇస్తూ సందేహాలను నివృత్తి చేసేవారు. సాగునీటి రంగంలో రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని ఆయన ఆధార సహితంగా, బహిర్గత పరిచి, ప్రజల్లో స్వరాష్ట్ర ఆకాంక్షను ప్రేరేపించడంలో, ఉద్యమ తెరాస పార్టీ అధినేతకు వెన్నుదన్నుగా ఉన్నారు. అలా కేసీఆర్‌కు ఉన్న అతి దగ్గర వ్యక్తులలో విద్యాసాగర్ రావు ఆంతరంగిక ముఖ్యులలో ఒకరై పోయారు. తెలంగాణ మలి దశ ఉద్యమంలో, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం తన పరి జ్ఞానంతో కొత్త ప్రాజెక్టుల రూప కల్పనలో ఆయన భాగస్వామ్యం విడదీయ జాలనిది, ఆయన పాత్ర నిజంగా మరువలేనిది.. 'జయశంకర్ తర్వాత తెలంగాణ జాతికి దక్కిన మరో గొప్ప తెలంగాణ మహానుభావుడు విద్యాసాగర్ రావు" అని కేసీఆర్ చేత ప్రశంసింప బడ్డ తెలంగాణ ముద్దుబిడ్డ ఆయన. ఆర్. విద్యాసాగర్‌రావు (14 నవంబరు 1939 – 2017 ఏప్రిల్ 29) తెలంగాణ రాష్ట్రంలోని నల్గొండ జిల్లాకు చెందిన జాజిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన లక్ష్మమ్మ, రాఘవరావు దంపతులకు విద్యా వంతుల కుటుంబంలో జన్మించారు. ఆయన తండ్రి ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న స్థితి, వారి కుటుంబంలో అందరికీ చదువు పట్ల ఆసక్తి కలగడానికి హేతువైంది. వారి గ్రామంలో తొలి సారిగా మెట్రిక్యులేషన్ చేసిన వ్యక్తి రాఘవ రావు కాగా, మొదటి పట్టభద్రులు రాఘవరావు పెద్ద కుమారుడు, మొట్ట మొదటి ఇంజనీరింగ్ పట్టభద్రుడు విద్యాసాగర్‌రావు కావడం విశేషం. విద్యాసాగర్ రావు 1960లో హైదరాబాదు లోని ఉస్మానియా విశ్వ విద్యాలయము నుండి ఇంజనీరింగ్ లో పట్టభద్రు లయ్యారు. 1979 లో రూర్కీ విశ్వ విద్యాలయం (ప్రస్తుతం ఐఐటి రూర్కీ) లో నీటి వనరుల అభివృద్ధి లో మాస్టర్స్ డిగ్రీని పొందారు. ఆయన 1983లో అమెరికా లోని కొలోరాడో స్టేట్ విశ్వ విద్యాలయం నుండి నీటి వనరుల వ్యవస్థ ఇంజనీరింగులో డిప్లొమా పొందారు. ఆయన 1990లో ఢిల్లీ విశ్వ విద్యాలయం నుండి న్యాయ శాస్త్రంలో పట్టాను కూడా సంపాదించారు. బీటెక్ పూర్తి అయిన వెంటనే క్యాంపస్‌లోని మహిళా కాలేజీ మెయింటెనెన్స్ ఇంజినీరుగా ఉద్యోగంలో చేరారు. కళల పట్ల ఆసక్తి కలిగిన ఆయన, ఉద్యోగంలో చేరిన తర్వాత కూడా రాయటం, నాటకాలు వేయడం వంటి హాబీ లకు దూరం కాలేదు. అను దినం సాయంత్రం విధుల నిర్వహణ అనంతరం రవీంద్ర భారతికి వెళ్ళేవారు. హైదరాబాద్‌లో ఉద్యోగం చేసి, అనంతరం ఢిల్లీకి వెళ్లారు. కేంద్రంలో మినిస్ట్రీ ఆఫ్ రైల్వేస్, నీటిపారుదల శాఖలో ఇంజనీరుగా పనిచేశారు. ఢిల్లీలో ఉన్న సమయంలో సాగునీటి విషయంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని తెలుసు కున్నారు. ఉద్యోగం నుండి విశ్రాంతి పొందాక, తరువాత తిరిగి హైదరాబాద్ వచ్చారు. దాదాపు 34 సంవత్సరాల పాటు కేంద్ర జల సంఘం లోనే విధులు నిర్వహిం చడంతో ఆయన దేశ వ్యాప్తంగా జల వనరుల అంశంపై అపారమైన అనుభవం గడించారు. తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల విషయాలపై సమగ్ర అవగాహన, సరైన ఆలోచనను కలిగి ఉండేవారు. 2016 నవంబరులో కాకతీయ విశ్వ విద్యాల యంచే నిర్వహించబడిన "మిషన్ కాకతీయ" ప్రాజెక్టుకు సంబంధించిన సెమినార్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన ప్రసంగంలో వ్యవసాయ రంగంలో నీటి పారుదల ప్రాజెక్టులపై ప్రభుత్వ విధానాలను సమగ్రంగా వివరించారు. 2014లో ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ (భారతదేశం) ఆయనను "లీడింగ్ ఇంజనీరింగ్ పెర్సనాలిటీస్ ఆఫ్ ఇండియా"గా గుర్తించి, పురస్కార గ్రహీత ను చేసింది. ఆయన ఎన్నో రచనలు చేశారు. పత్రికల్లో రాసిన వ్యాసాలన్నింటినీ కలిపి.. 'నీళ్లు–నిజాలు' పేరుతో పుస్తక రూపంలో ప్రచురించారు. అలా "నీళ్ళు నిజాలు విద్యాసాగర్ రావు"గా పేరెన్నిక గన్నారు. ఎన్. శంకర్ దర్శకత్వంలో వచ్చిన 'జై బోలో తెలంగాణ' చిత్రంలో ఉచిత పాత్రలో నటించారు. ఐక్యరాజ్య సమితి ఇన్విరాన్ మెంటల్ ప్రోగ్రామ్‌లో సభ్యుడిగా, సెంట్రల్ వాటర్ కమిషన్‌లో చీఫ్ ఇంజనీర్‌గా సేవలు అందించిన విద్యాసాగర్ రావు దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందారు. 12వ పంచవర్ష ప్రణాళిక రూపకల్పన లోనూ సలహాలు అందించారు. సాగునీటి రంగ రిటైర్డ్ చీఫ్ ఇంజినీరుగా, తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల సలహాదారుగా సుపరిచితులు అయిన విద్యా సాగర్‌రావు రచయితగా, నటునిగా చూపిన ప్రతిభ గురించి చాలా మందికి తెలియదు. గిరీషం కలం పేరుతో ఆయన రాసిన రచనలు అనేక పత్రికల్లో ప్రచురించారు. బాల్యంలో కవి సమ్మేళనాలు, నాటకాల ప్రదర్శనలకు వెళ్లేవారు. కాలేజ్ స్థాయి వివిధ పోటీల్లో పాల్గొని, నాటకాలు కూడా వేసేవారు. కొంత కాలం అనారోగ్యానికి గురై, 2017 ఏప్రిల్ 29న హైదరాబాద్‌లో దివంగతులైనారు.

# దేశవిదేశాల్లో రాణించిన టంగుటూరి



భానుమతి వలెనే టంగుటూరి సూర్యకుమారి కూడా బహుముఖ ప్రజ్ఞావంతురాలు. ఆమె నాట్య కారిణి, నటి, గాయని మాత్రమే కాదు మంచి వక్తగా కూడా గుర్తింపు తెచ్చుకుంది, తెలుగు పాటని, తెలుగు భాషని, భారతీయ నృత్యాలను స్వదేశంలోనే కాకుండా విదేశాల్లోనూ ప్రాచుర్యం పొంద డానికి ఆవిడ చేసిన కృషి అపూర్వం. అనన్య సామాన్యం. ప్రాచ్య, పాశ్చాత్య నృత్య, సంగీతాలకు మధ్య సుహృద్భావ సేతువుగా అంతర్జాతీయ కీర్తినందిన మధురగాయని ఆమె. టంగుటూరి సూర్యకుమారి (నవంబర్ 13, 1925 – ఏప్రిల్ 25, 2005) అలనాటి తెలుగు సినిమా నటి, ప్రసిద్ధ గాయకురాలు. ఆమె నవంబర్13,1925లో రాజమండ్రి లో జన్మించారు. ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు తమ్ముడు టంగుటూరి శ్రీరాములు కూతురు. మూడో ఏట నుంచే పాటలుపాడేది. 1937లో మద్రాసు చేరుకుని, పన్నెండు, పదమూడేళ్ళ ప్రాయం లోనే సినీరంగ ప్రవేశము చేసి, 'రైతుబిడ్డ' సినిమాలో నటించింది. 1952లో ఆమె తొలి మద్రాసు అందాల సుందరి (మిస్ మద్రాసు)గా ఎంపికైంది. సూర్యకుమారి రూపం, కంఠస్వరం రెండూ బాగా ఉండడం చేత, అప్పటికే పెదనాన్న ప్రకాశం సభల్లో ప్రార్థన గీతాలు పాడుతూం డడం చేత సినిమావారి పిలుపు వచ్చింది. సాంప్రదాయ నియమ, నిష్టలుగల కుటుంబం కావడం చేత కొంత వ్యతిరేకత ఎదురయ్యింది. సూర్యకుమారి కంఠం, రంగూ, రూపం ఆకర్షణీయంగా ఉన్నా, మామూలు అమ్మాయిల కంటే కొంచెం పొడవుగా ఉండటం చేత, సినిమా రంగంలో సమస్య ఎదురైంది. ఆనాటి సగటు హీరోలు ఆమె కంటే పొట్టిగా ఉండటం కారణం. అదీ కాక ఆమె బ్రాహ్మణ, పేరుపొందిన రాజకీయ కుటుంబం నుంచి రావటమే కాదు, ప్రేమ సన్నివేశాలలో హీరోయిన్ మీద హీరో చెయ్యి వెయ్యడం, ఇత్యాదివి ఒప్పుకొనే వారు కాదు. గొప్ప చాతుర్యం ఉండి కూడా ఆమె సినిమాల్లో సుస్థిరత పొందలేక పోయింది. అయినా సూర్యకుమారి సినిమాల్లోకి వచ్చి తెలుగు, తమిళ, కన్నడ, హిందీ నాలుగు భాషల్లోనూ మొత్తం ఇరవై ఆరు సినిమాల్లో నటించింది. విప్రనారాయణ' ఆమె తొలిచిత్రం. అదృష్టం, జయప్రద దేవత, చంద్రహాసన, దీనబంధు. భక్త పోతన, భాగ్యలక్ష్మి, కృష్ణప్రేమ, గీతాంజలి, అదృష్ట దీపుడు, మరదలి పెళ్లి, భక్త రామదాసు తదితర తెలుగు చిత్రాల్లో ఉడన్', 'ఖటోలా' తదితర హిందీ చిత్రాల్లో, 'కటకం', 'నేంసారనౌక మొదలైన తమిళ చిత్రాల్లో నటించింది. అలాగే కన్నడ చిత్రం భారతి'లో, ఆంగ్ల చిత్రం 'బాంటే వయిటి లోనూ నటించింది. సూర్యకుమారి, లండన్లో నాట్య ప్రదర్శనలు నిర్వహిస్తూ, కాళికా దేవిగా నాటకాల్లో నటించేది. లలిత గీతాలు యాభై, దేశభక్తి గీతాలు యాభై మొత్తం నూరు గ్రామఫోను రికార్డులు ఇచ్చింది. అలాగే ఒక యాభై దాకా తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషల సినిమాల్లో తన గొంతుతో పాడిన పాటల రికార్డులు ఉన్నాయి. నటన కంటే సూర్యకుమారి పాడిన దేశభక్తి గీతాలు, లలిత గీతాలు, అష్టపదులు వంటివాటికి ఎక్కువ ప్రజాదరణ లభించడంచేత ఆమె పాట కచ్చేరీలు తరుచూ చేస్తూండేది. ఆంధ్రలోని చాలా ఊళ్ళలో లలిత సంగీత కచ్చేరీలు చేసింది. పేరు ప్రతిష్టలు, ప్రజాదరణ ఆమెకు తృప్తినివ్వ లేదు. ఏదో ప్రత్యేక కృషి చెయ్యాలన్న తపన, మూడు నాలుగేళ్ళపాటు కరతాళ ధ్వనులకు, ప్రశంసలకు దూరంగా ఉండి, చదువుమీద దృష్టి కేంద్రీక రించి, ప్రైవేటుగా కేంబ్రిడ్జి సీనియర్ పరీక్ష వ్రాసి, ప్రథమశ్రేణిలో పాసైంది.పలు భాషా చిత్రాలలో నటించిన సూర్యకుమారి మంచి గాయకు రాలు కూడా. స్వాతంత్ర్యోద్యమ సమయములో మా తెలుగు తల్లికి మల్లెపూదండ, దేశమును ప్రేమించుమన్నా మొదలైన అనేక దేశభక్తి గీతాలు పాడింది. ప్రకాశం పంతులు ఆమె కళాభిరుచిని బాగా ప్రోత్సహించి, శాస్త్రీయ సంగీతం నేర్పించాడు. ఆయన ఏ సభకు వెళ్ళినా ఆమెను తీసుకెళ్ళి జాతీయ గీతాలు పాడించేవాడు. 1953 అక్టోబరు 1న ఆంధ్ర రాష్ట్రావతరణ సభలో నెహ్రూ, రాజాజీ, ప్రకాశం ప్రభృతుల సమక్షంలో, వందే మాతరం, మా తెలుగు తల్లికి మల్లె పూదండ పాటలు ఆలపించి అందర్నీ సంభ్రమాశ్చర్యాలలో ముంచెత్తింది. వీటితో పాటు 'స్వప్నజగతిలో ఛాయావీణ' మొదలైన లలిత గీతాలు, అడవి బాపిరాజు 'ప్రభువు గారికీ దణ్ణం పెట్టూ', 'రావోయి చిన్నవాడా' మొదలైన జానపద గీతాలు కూడా పాడుతుండేది. హెచ్.ఎం.వి. తదితర గ్రామఫోన్ కంపెనీలు ఈమె పాటలను రికార్డు చేశాయి. ఆమె పాడిన పాటలు గ్రాంఫోన్ రికార్డులుగా వెలువడి విరివిగా అమ్ముడు పోయేవి. ప్రత్యేకంగా రాయించుకున్న పాటలు ఆమెతో పాడించి మరీ గ్రామఫోన్ రికార్డులుగా తీసుకు రావడానికి అప్పటి గ్రాంఫోన్ కంపెనీ హెచ్.ఎం.వి. విశేష ఆసక్తి ప్రదర్శించేది, అలా ఆమె పాడిన పాటల్లో జాతీయ గీతాలు, భావగీతాలు, అష్టపదులు ఇలా చాలా రకాలు ఉన్నాయి. శంకరం బాడి సుందరాచారి రచించిన 'మా తెలుగుతల్లికి మల్లె పూదండ..' పాటని ఆమె పెదతండ్రి టంగుటూరి ప్రకాశం పంతులుతో వివిధ రాజకీయ సభల్లో పాడి ప్రాచుర్యం తెచ్చింది. ఆ సభల్లో వక్తగానూ ఆమెకు పేరుండేది. వెండి కంచాలలో వేడి బువ్వందోయ్, పసిడి కంచాలలో పాల బువ్వం దోయ్, తిందాము రావోయ్ జాబిలి, ఆడుకుందాము రావోయ్ జాబిలీ' అంటూ నటిస్తూ పాడిన 'దేవత' చిత్రంలోని పాట, నారదుడుగా 'శ్రీకృష్ణ ప్రేమ'లో నటిస్తూ 'రేపే వస్తాడంట గోపాలుడు మాపే వస్తాడంట గోపాలుడు...' ఇలా చాలా పాటలు ప్రజాదరణ పొందాయి. 1958లో భారత చలనచిత్ర పరిశ్రమ ప్రతినిధుల బృందంలో ఒక ప్రతినిధిగా అమెరికాను సందర్శించి, తన ఉపన్యాసాలతో ఆకట్టుకుంది. అలా వారితో ఏర్పడిన సంబంధాలు 1959లో కొలంబియా యూని వర్సిటీ ట్యూటర్ గా వెళ్లి, పాశ్చాత్య సంగీతం, పాశ్చాత్య నృత్యాల్లో శిక్షణ పొంది వచ్చింది. సూర్యకుమారి ఆరోజుల్లోనే హాలీవుడ్ కి వెళ్లి ప్రముఖ దర్శకుడు ఆల్ ఫ్రెడ్ హిచ్ కాక్ వద్ద పని చేసింది. ఇంగ్లండ్లో సిరపడి ప్రముఖ పెయింటర్ హెరాల్డ్ ఎల్విన్ ను వివాహం చేసుకుని ఇండియా పెర్ఫార్మింగ్ ఆర్ట్స్' అనే సంగీత నాట్య పాఠశాలను నిర్వహించింది. ఇందులో భారతీయ పాశ్చాత్య కళలను, కళాకారుల ప్రదర్శనలు ఏర్పాటు చేయడం, పరస్పర సదవగాహన పెంపొందించం ముఖ్య ఆశయం. 1968లో ఆమె కృషిని బ్రిటిషు రాణి గుర్తించింది. 1969లో గాంధీజీ శతజయంతి ఉత్సవాల సందర్భంగా మహాత్మా గాంధీకి నివాళులర్పిస్తూ సెయింట్ పాల్ కెథెడ్రల్ లో గానం చేసిన ప్రథమ భారతీయ వనిత ఆమె. నార్వే, స్వీడన్, హాలెండ్, స్పెయిన్, కెనడా, అమెరికా మొదలైన పలు దేశాలలో భారతీయ సంగీత శిక్షణాలయాలు నెలకొల్పి, వందలాది కళాకారులను తయారు చేసింది. అమెరికాలో బ్రాడ్వే థియేటరులో విశ్వకవి రవీంద్రుని 'కింగ్ ఆఫ్ ది డార్క్ ఛాంబర్' నాటకంలో రాణి పాత్ర ధరించి, బ్రాడ్వే అవార్డు పొందిన మొదటి భారతీయ నటి. ఆ నాటకాన్ని న్యూయార్కులో ఎనిమిది నెలల పాటు ప్రదర్శించి, అటు తరువాత ఆఫ్రికాలో నాలుగు నెలలు పర్యటించింది. రవీంద్రనాథ్ ఠాగూర్ రాసి 'ది కింగ్ ఆఫ్ ది డార్క్ ఛాంబర్' నాటకంలో నటించింది. ఆ నాటకానికి దేశ విదేశాలలో విశేష ఆదరణ లభించడమే కాకుండా విదేశీయుల అభిమానాన్ని కూడా చూర గొ నే అవకాశం కలిగింది. కొలంబియా యూనివర్సిటీలో, లండను యూనివర్సిటీ విద్యా సంస్థలలో, బ్లాక్ థియేటరులోను భారతీయ నృత్యకళ సంగీతంపై వర్క్ షాపులు నిర్వహించింది. 1975లో హైదరాబాదులో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభ ఆమె సేవలను గుర్తించి సత్కరించింది. 1979లో రాజ్యలక్ష్మి అవార్డుతో ఆమెను గౌరవించింది. ఆమె ఏప్రిల్ 25, 2005 న లండనులో మరణించింది.

## రేపటి భారత భాగ్యవిధాతలు బాలలు

భారత తొలి ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు, మేధావి, న్యాయవాది, రచయిత పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినం వేదికగా ప్రతి ఏట దేశవ్యాప్తంగా 1957 నుంచి "బాలల దినోత్సవం లేదా బాల దివస్" నిర్వహించుకోవడం ఆనవాయితీగా మారింది. జాతిపిత గాంధీని అన్నగా భావించడంతో జవహర్‌లాల్ నెహ్రూను పిల్లలు ముద్దుగా "చాచా నెహ్రూ" అని పిలుచుకునే వారని మనకు తెలుసు. బాలల పట్ల అవ్యాజమైన ప్రేమను, వారి పరిపూర్ణ వ్యక్తిత్వవికాసానికి అవసరమైన నిర్బంధ ఉచిత విద్యను కల్పించి, బాలల హక్కులను పరిరక్షిస్తూ రేపటి భావిభారత పౌరుల అభ్యున్నతికి పునాదులు వేయగలిగారు. 1855లో బాలల ఫిలిమ్ సొసైటీని స్థాపించి పిల్లల ఇతివృత్తంగా సినిమాలు రావాలని కోరుకున్న ఘనుడు మన నెహ్రూ. బాలల సమ్మిళిత అభివృద్ధిని కాంక్షిస్తూ అన్ని వర్గాల పిల్లల సమగ్రాభివృద్ధిని కోరుకొని ఆ దిశగా అడుగులు వేశారు. బాలల సమగ్రాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ ప్రతి ఏట 20 నవంబర్ రోజున "ప్రపంచ బాలల దినం", 01 జూన్ రోజున "అంతర్జాతీయ బాలల దినం" నిర్వహించడం పరిపాటి అవుతున్నది. నెహ్రూ మరణానంతరం భారత పార్లమెంట్ తీసుకున్న తీర్మానం ప్రకారం 14 నవంబర్‌న బాలల దినం జరుపుకోవడం ప్రారంభమైనది. చాచా నెహ్రూ 14 నవంబర్ 1889న జన్మించారని మనకు తెలుసు. నేటి భరతమాత బిడ్డలు, రేపటి ఉజ్వల భవిత కలిగిన అన్ని వర్గాల భారత బాలలకు ఉచిత విద్య, వైద్యం, హక్కుల పరిరక్షణ, కనీస అవసరాల కల్పన, పారిశుద్ధ్యం జరిగినప్పుడే రేపటి భారతం అభివృద్ధి దిశగా ఎదుగుతుంది. స్వతంత్ర భారత శతాబ్ది ఉత్సవాలు జరుపుకోవడానికి ఉవ్విళ్లూరుతున్న భారతంలో బాలల సమస్యలు ఇంకా మనల్ని వెంటాడుతూనే ఉన్నాయి. అందరికీ విద్య అందడం లేదు. పేదరికంలో మగ్గుతూ పోషకాహారానికి దూరం అవుతున్నారు. బాల కార్మిక వ్యవస్థ మనల్ని వెక్కిరిస్తున్నది. బాలల అక్రమ రవాణా సంక్షోభం దినదినం పెరుగుతున్నది. బాల్య వివాహాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి.

# ఐఎన్టియుసి ఆర్జీ-1 జనరల్ బాడీ సమావేశం .



**అగ్ని ధార న్యూస్ ( రామగుండం),** బుధవారం గోదావరిఖని లో ఆర్జీ-1 వైస్ ప్రెసిడెంట్ కే. సదానందం ఆధ్వర్యంలో ఐఎన్టియుసి ఆర్జీ-1 జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశం లో ముఖ్య అతిథిలుగా తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ ఐ ఎన్ టి యు సి

సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ హాజరై మాట్లాడుతూ.. కార్మికుల హక్కుల సాధన యూనియన్ బలోపేతం కోసం ప్రతి ఒక్క నాయకులు పని చేయాలని కోరారు.తెలంగాణ లో కాంగ్రెస్ ప్రజా పాలన ఏర్పడిన తరువాత పెండింగ్ లో వున్న అనేక హక్కులు సాధించామని అన్నారు. ముఖ్యంగా కార్మికుల సమిష్టి కృషి పలితంగా ఎన్నడూ లేని విధంగా అత్యధిక ఉత్పత్తి , లాభాలు సాధించటమే కాకుండా కార్మికుల కోసం డిపెండెంట్ ఉద్యోగుల వయోపరిమితి 35-40 ఏళ్ల పెంపు , రామగుండం లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ , 800 మెగా వాట్ల పవర్ ప్లాంట్లు , ఒడిసా లో నైని ప్రాజెక్టు నిర్మాణం , స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ల ఏర్పాటు , కోటి రూపాయల ప్రమాద భీమా , స్థానికులకే 80% ఉద్యోగాలు , సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణం, బీసీ లైజనింగ్ ఆఫీసర్ నియామకం వంటి అనేక కార్యక్రమాలు చెప్పటామని సింగరేణి కార్మికులకు గతంలో కన్నా ఎక్కువ 796 కోట్లు లాభాలు ఇవ్వటం తో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు గార్ల కృషి పలితంగా కాంట్రాక్టు కార్మికుల కి కూడా లాభాలలో నుండి 5000 రూపాయలు ఇప్పించామని తెలిపారు.. అలాగే భవిష్యత్ లో కూడా రామగుండం లో 1000 క్వార్టర్లు తో గేటెడ్ కమ్యూనిటీని తరహా నిర్మాణాలు చేపడతామని, అలాగే కార్మికుల చిరకాల వాంఛ అయినా పేర్క్ మీద ఐటీ మినహాయింపు, సొంత ఇంటి కళ వంటి వాటి అమలు పై కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆర్జీ-1 బ్రాంచ్ నుండి 400 మంది హాజరు కాగా నాయకులు ధర్మపురి, వంగ లక్ష్మిపతి గౌడ్, వడ్డేపల్లి దాస్, వికాస్ కుమార్ యాదవ్, కొత్త సత్యనారాయణ రెడ్డి ,ఆరేపల్లి శ్రీనివాస్, గడ్డం కృష్ణ , పోచయ్య , గంద్ర దామో దర్, సమ్మయ్య యాదవ్, అన్వేష్, శారద, మల్లికార్జున్, జగ న్మోహన్, గుండేటి శ్రీనివాస్, ఎదులాపురం శ్రీనివాస్, బేబీ శ్రీనివాస్ , మంద రమేష్, పుట్ట రమేష్ , సంపత్, ఆ ంజనేయులు, సిరిపురం నర్సయ్య, రాజేశం, సదానందం, అశోక్, మురళి, ఆంజనేయులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .

# రైతుల కళ్ళలో ఆనందం చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



## వడ్లు కటింగ్ లేకుండా కొనుగోలు చేస్తాం, సన్నడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇస్తాం

## పాలకుర్తి మండలంలోని పలు వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** రైతుల కళ్ళలో ఆనందం చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ అన్నారు. బుధవారం

అంతర్గాం మండలం ఎక్లస్పూర్, ఆకెనపల్లి, బ్రాహ్మణపల్లి, మూర్మూర్, ఎల్లంపల్లి గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ ధాన్యంలో ఎలాంటి కటింగ్ లేకుండా కేంద్రాల ద్వారా మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని భరోసా ఇచ్చారు. సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 బోనస్ చెల్లిస్తామని రైతులు భరోసాగా ఉండాలని తెలిపారు. దళారుల చేతిలో మోసపోవద్దని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, వాటిని రైతుకు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కొందరు ప్రతిపక్ష పార్టీల నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని, ప్రతి గింజ సన్న వడ్లకు బోనస్ రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని హామీ ఇచ్చారు. నిబంధనలు మేరకు ధాన్యంలో తేమ శాతం ఉండేలా రైతులు ధాన్యాన్ని ఆరబోయాలని సూచించారు. తడిసిన, మొలకెత్తిన ధాన్యం ఉంటే వేరువేరుగా ఉంచాలని మిలర్లతో మాట్లాడి సపరేటుగా మద్దతు ధరకు కొనుగోలు చేయించే భాధ్యత నాదేనని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రానున్న యాసంగి సాగుకు అనురాధ కార్తెలో నార్లు పోయాలని, తద్వారా అనుకూల వాతావరణంలో పంట చేతికి వస్తుందని అన్నారు. యాసంగిలో తెగుళ్లను తట్టుకునే వరి రకాలను సాగు చేసుకోవాలని రైతులకు వివరించారు. 1010, 64, 118 రకాల యాసంగికి అనుకూలమన్నారు. రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని, ప్రజా పాలనలో రైతులకు మేలు చేయడమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ సమాఖ్య సంఘం నిర్వహులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసిలు, కాంగ్రెస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కమిషన్ వెంకటేశ్వరరావు ను కలిసిన కడ్తల్ యువజన నాయకులు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) ॥:** రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల డెడికేటెడ్ కమిషన్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.దేశంలో ఎక్కడ చేయని విధంగా మొట్టమొదట తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కుటుంబ కుల గణన తెలంగాణ ప్రభుత్యం చేయడం జరుగుతుంది. అని కడ్తల్ మండలంలోని యువజన సంఘం నాయకులు అన్నారు.ఈ కుల గణనలో స్థానిక సంస్థలలో బీసీలకు 42% రిజర్వేషన్ కోసం డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేయడం జరిగింది.స్థానిక సంస్థలలో బీసీలకు 42% రిజర్వేషన్ లతో పాటు విద్యలో అమలు చేస్తున్న బి సి, ఎ బి సి డి వర్గీకరణ స్థానిక సంస్థలలో అమలు చేసే విధంగా చూడాలని డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ బూసని వెంకటేశ్వరరావు రిటైర్డ్ ఐఏఎస్ ని కలిసి వినతిపత్రం అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, యువజన నాయకులు బోసు రవి, కల్యాణ్ ,కార్ భానుకిరణ్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం కృషితో ఎదగాలి



## గిరి శ్రీను స్వయంకృషికి అభినందన

## మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** పల్లెటూరి నుంచి పట్టణాల్లో వ్యాపారం చేసే స్థాయికి ఎదిగిన అనుమస్పల్లి గ్రామానికి చెందిన గిరిని మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అభినందించారు. పట్టణంలోని సాయి కృష్ణా నగర్ కాలనీ, సరూర్ నగర్ లో శ్రీ ద్వారకా కిచెన్ పేరుతో ఏర్పాటుచేసిన రెస్టారెంట్ ని స్థానిక నాయకులతో కలిసి ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఒకరిపై ఆధారపడకుండా స్వయం కృషితో తమ కాళ్ళపై నిలబడి ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని సూచించారు. కడ్తాల్ మండలం హనుమాస్పల్లి గ్రామానికి చెందిన గిరి తన స్వయం కృషితో సాయి కృష్ణ నగర్ సరూర్నగర్ లో వ్యాపారం మొదలుపెట్టడం ఆనందంగా ఉందని తెలిపారు. అలాగే యువత ఎవరికోసం ఎదురు చూడకుండా తమకు తోచిన వ్యాపారాన్ని ప్రారంభించి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు పరమేష్, మాజీ సర్పంచులు లక్ష్మీ నరసింహారెడ్డి, శంకర్, నాయకులు జగన్ గౌడ్, రామకృష్ణ, శ్రీను, దేవుల మురళి, వెంకటేష్, గణేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా కంటి వైద్యశిబిరం

## ఐక్యత ఫౌండేషన్ ఫౌండేషన్ ఛైర్మన్ సుంకీ రెడ్డి రాఘవేందర్ రెడ్డి




**అగ్నిధారన్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి నియోజకవర్గ పరిసర ప్రాంత ప్రజలకోసం.ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్- సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలోఆమనగల్ పట్టణ కేంద్రంలోఉచిత కంటి వైద్య శిబిరం ఈనెల తేది నవంబర్ 19 మంగళవారం నుండి 27 బుధవారం వరకుప్రతి రోజుఉదయం 09:00 గం.ల నుండి మధ్యాహ్నం 01:00 వరకు కంటి పరీక్షలతో పాటు కంటి శుక్లాలకు వెంటనే సర్జరీకి, ఆధార్ కార్డు జిరాక్స్ శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాల్కల్వకుర్తి రోడ్, ఆమనగల్రంగారెడ్డి జిల్లాకల్వకుర్తి నియోజకవర్గ ప్రాంత ప్రజల కోసం తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ - చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రముఖ కంటి వైద్య నిపుణులు శంకర నేత్రాలయ వారిచే ఏర్పాటు చేస్తున్నఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని నియోజకవర్గ ప్రాంత ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు.

# బాదేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కు సన్మానం



## %మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి.

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండలం జడ్చర్ల బాదేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ తంగేళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి చైర్మన్ గా ఎన్నిక మొదటిసారి వెల్జాల్ గ్రామానికి విచ్చేసిన సందర్భంగా తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు భగవాన్ రెడ్డి, డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్, మాజీ ఎంపీటీసీ బి సుధాకర్ రెడ్డి, మాజి ఉప సర్పంచ్లు బి నర్సింలు, ఎంఎ అజీజ్, తాలూకా సోషల్ మీడియా ఇంచార్జ్ అజీమ్, మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అరిఫ్, సింగల్ విండో డైరెక్టర్ బి. రాజ వర్ధన్ రెడ్డి, బి శశిధర్ రెడ్డి, సిమ్మారెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, బి. రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కు ఫిర్యాదు

**అగ్నిదారన్యూస్ మహమ్మదాబాద్:** మహమ్మదాబాద్ మండలంలోని చౌదర్పల్లి గ్రామంలో కొంతమంది వ్యక్తులు గ్రామ కంఠం భూమిని ఆక్రమించి ఇళ్ల నిర్మాణం చేపడుతున్నారని గ్రామానికి చెందిన శ్రీరాములు బుధవారం తహసిల్దార్ తిరుపతయ్య, ఎంపీడీవో దేవన్నకు ఫిర్యాదు చేశారు. గ్రామకంఠం భూమితో పాటు తనకు చెందిన కొంత భూమిని ఆక్రమించి ఇళ్ల నిర్మాణం చేపడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అధికారులు గ్రామ కంఠం భూమి ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

# కాళోజీ నారాయణరావు వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎంపీ మల్లు రవి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కాళోజి నారాయణ రావు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ ఎంపీల పోరాం చైర్మన్ నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాజంలోని అన్యాయాన్ని ఎదిరించిన వాడే నాకు నిజమైన ఆరాధ్యుడని సగర్వంగా ప్రకటించి కడదాకా సమాజంలోని అన్యాయాన్ని ప్రశ్నించిన ప్రజాకవి, తన కలంతో స్వరాష్ట్ర ఆకాంక్ష ను రగిలించి, తెలంగాణ పోరాటంలో ప్రజా చైతన్యం తీసుకువచ్చిన మహాకవి,పద్మవిభూషణ్శ్రీ కాళోజీ నారాయణరావు వర్ధంతి సందర్భంగా మహనీయుడికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో, హైదరాబాద్ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రోహన్ రెడ్డి పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండలం లోని రాంపూర్ గ్రామం లో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కల్వకుర్తి శాసనసభ్యులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ రైతులు ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసిందని అన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల చేపట్టిన చెరువులలో చేపల పంపిణీ పాల్గొనీ ముదిరాజులతో కలిసి చేప పిల్లలను చెరువులో వదిలారు. ఈ కార్యక్రమంలో , తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర నాయకులు మోహన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ, తాహసిల్దార్, డి ఎఫ్ ఓ పూర్ణిమ, రాంపూర్ గ్రామం మాజీ సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి, రాంపూర్ సింగల్ విండో డైరెక్టర్ ఎండి నయీముద్దీన్, మరియు సింగల్ విండో డైరెక్టర్ బృందం రాంపూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ తిక్కల వెంకటయ్య, కృష్ణా రెడ్డి, కాకి కృష్ణ , తిరుపతి రెడ్డి, హరి మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు వివిధ గ్రామాల మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు కార్యకర్తలు ముదిరాజ్ సంఘం నాయకులు రైతు సంఘాల నాయకులు రైతులు యువకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ పాస్ పుస్తకాల వ్యవహారం పై విచారణ.



**అగ్నిధార(రామగిరి మండలం)** : పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలో రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన బేగంపేట గ్రామంలోని తపాలా శాఖలో జరిగిన నకిలీ పాసు పుస్తకాల వ్యవహారంపై పోలీసులు విచారణ చేపట్టారు. బేగంపేట గ్రామ బి.పి.ఎం గా పనిచేసిన మెండ హేమ 54 మంది ఖాతాదారులకు చెందిన 34 లక్షల 87వేల 22 రూపాయలు కాజేసిందని పోస్టల్ ఇన్స్ పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి మంగళవారం రాత్రి రామగిరి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు.ఇంకా ఎవరైనా ఉంటే బాధితులు ముందుకు రావాలని నకిలీ పాసు పుస్తకాలతో పాటుగా గల్లంతైన నగదు పై లోతైన విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేస్తామని మంథని సీఐ బొల్లంపల్లి రాజు గౌడ్ తెలిపారు.సిఐ వెంట రామగిరి ఎస్సై పెట్టం చంద్రకుమార్ ఉన్నారు.

# అజీత్ సీడ్స్ క్షేత్రస్థాయి ప్రదర్శన




### – పాల్గొన్న ఏరియా మేనేజర్ సురేష్

**అగ్నిధార న్యూస్ మంథని :** పెద్దపల్లి జిల్లా మంథని మండలం సూరయ్యపల్లి గ్రామంలో అజీత్ సీడ్స్ వారి ఆధ్వర్యంలో రైతులకు ,డీలర్లకు ,డిస్ట్రిబ్యూటర్ లకు బుధవారం పత్తి పంట క్షేత్ర స్థాయి ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన అజీత్ సీడ్స్ ఏరియా మేనేజర్ సురేష్ పాల్గొని మాట్లాడుతూ..ప్రస్తుత కాలంలో కొన్ని కంపెనీ పేర్లతో నకిలీ పత్తి విత్తనాలు అమ్మకాలు జరుగుతున్న తరుణంలో దేశంలోని పత్తి రైతులకు అజీత్ సీడ్స్ నాణ్యత గల పత్తి విత్తనాలు , అధిక దిగుబడులు వచ్చే రకరకాల విత్తనాలలో సూరయ్యపల్లి గ్రామానికి చెందిన చెరుకుతోట రమేష్ అనే రైతు సాగుచేసిన అజీత్-155 రకం అన్ని రకాల వాతావరణ పరిస్థితులను తట్టుకొని ఏపుగా పెరిగి సుమారు 80 నుంచి 100 కాయలను కలిగి తెగుళ్లని తట్టుకొని అధిగా దిగుబడులు ఇస్తుందని,ఇప్పుడు మనమంతా ప్రత్యక్షంగా చూడటం కూడా జరుగుతుందని తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో కంపెనీ ఎగ్జిక్యూటివ్ సంతోష్ ,శ్రీనివాస్ , వివిధ ప్రాంతాల డిస్ట్రిబ్యూటర్లు , డీలర్లు , రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కు అందజేత



**అగ్ని ధార న్యూస్ (ఆమనగల్లు):** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన జంతుక ఎల్లయ్య %ం/శ్రీ% జంగయ్య ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరు చేసిన 60.000/- రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదేశానుసారం బుధవారం స్థానిక నాయకులతో కలిసి కెఎన్ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షులు మెకానిక్ బాబా లబ్ధిదారుకు అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా కార్యదర్శి ఫరీద్, పెయింటర్ సంఘం అధ్యక్షులు వస్పుల మహేష్, మద్దూరి శ్రీనివాస్, కొండల్, అంబులెన్స్ శీను, రమేష్, జంతుక శ్రీకాంత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి బియ్యం అందజేత..!



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** : మండలంలోని జూలపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన రాస బత్తుల వెంకటేష్ కుటుంబ సభ్యులకు బుధవారం అదే జూలపల్లి గ్రామానికి చెందిన మాదాసు సాగర్ తన తండ్రి మాదాసు మల్లయ్య జ్ఞాపకార్థం 25 కిలోల బియ్యాన్ని అందజేశారు.

# లక్షలు వెచ్చిస్తున్నారు... లక్షణంగా వదిలారు...





## నర్సరీలో ఎండిపోయిన మొక్కలు

## ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్ :** మహమ్మదాబాద్ మండలంలో మొక్కలు నాటడంలో మండల అధికారుల నిర్లక్ష్యం కనబడుతుంది పచ్చగా కళకళలాడాల్సిన మొక్కలు నర్సరీలో జీవం కోల్పోయి ఎండ మొఖం పడుతున్నాయి ప్రజాధనం వృధా హరితహారం కార్యక్రమం నిర్వహణకు ప్రభుత్వం ఒక్క మండలానికి లక్షల రూపాయలు ఖర్చు పెట్టింది. కానీ మహమ్మదాబాద్ మండల కేంద్రంలో ఎన్ హెచ్ 167 జాతీయ రహదారి కి పక్కనే ఉన్న నర్సరీలో వేల సంఖ్యలో మొక్కలు ఎండిపోవడం ఏమిటని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై ఉన్నత అధికారులు పర్యవేక్షణ లోపంతోనే అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని మొక్కలు చనిపోవడానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం

### ప్రిన్సిపాల్ రాజన్న బానోతు రాజన్న నాయక్

**అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా (సిద్దిపేట జిల్లా ):** ప్రభుత్వ జూనియర్ కళాశాల జగదేవపూర్ లో బుధవారం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ బానోతు రాజన్న ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా కళాశాలలో కార్పొరేట్ కళాశాళలకు దీటుగా విద్యనందిస్తున్నామని ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ప్రత్యేక తరగతులు స్టడీ అవర్స్ వీకర్ విద్యార్థులకు స్పెషల్ క్లాసెస్ ఎంసెట్ క్లాసెస్ నిర్వహిస్తున్నామని కేర్ టేకర్ సిస్టం ద్వారా ప్రతి 20 మంది స్టూడెంట్స్ ఒక అధ్యాపకుడిని కేర్ గా నియమించి వారి యొక్క భాగోగులన్నీ చూసుకోవడం జరుగుతుందని తల్లిదండ్రులకు తెలియజేశమని విద్యార్థుల తల్లిదండ్రులుగా మీరు కూడా వారి విషయంలో శ్రద్ధ తీసుకోవాలని ప్రస్తుతం సమాజంలో అనేకఇబ్బందులు కలుగుతున్నాయని ఇంటర్మీడియట్ వయస్సు అనేది ఒడిదొడుకుల వయస్సు కావున మత్తు పదార్థాలు డ్రగ్స్ లాంటి వాటికి ఎడిట్ అయ్యే ప్రమాదం ఉందని ఎన్నో ఆకర్షణలకు గురయ్యే అవకాశాలున్నాయని వీటన్నింటి నుండి పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనని

ఇంటర్మీడియట్ జాగ్రత్తగా చదివి పాసైన విద్యార్థులు డిగ్రీలో ఉన్నత చదువులు చదివి మంచి బంగారు భవిష్యత్తు ఉంటుందని తెలిపారు.ప్రత్యేకంగా వార్షిక పరీక్షలు వచ్చాయనీ ఈ మూడు నెలలు విద్యార్థులను తల్లిదండ్రులు దగ్గరుండి చదివించాలని వారికి మంచి పౌష్టికాహారం అందించాలని అనేక విషయాలను విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రిన్సిపాల్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక అధ్యాపేకేతర బృంధం విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.





# ఆర్జి త్రీ ఎ.పి.ఎ లో కార్పొరేట్ టార్గెట్ కమిటీ పర్యటన.




**అగ్నిధార(రామగిరి మండలం):** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రామగుండం అర్జీ త్రీ మరియు అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలో కార్పొరేట్ టార్గెట్ కమిటీ పర్యటించింది.ఈ పర్యటనలో భాగంగా కార్పొరేట్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్ విభాగం జనరల్ మేనేజర్ ఎ.మనోహర్, ఓ.సి.పి.ల విభాగం జనరల్ మేనేజర్ డి.వి.ఎస్. సూర్యనారాయణ రాజు, ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్ విభాగం జనరల్ మేనేజర్ సాయిబాబా ఐ.ఈ విభాగం ఎజిఎం సి.హెచ్.వెంకయ్య లతో పాటు ఇతర కమిటీ సభ్యులు జీఎం కార్యాలయం నందు అర్జీ త్రీ మరియు అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు తో పాటు ఏరియా లోని వివిధ గనుల,విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం లో 2025-26 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించాల్సిన లక్ష్యం, ప్రణాళికలు,బొగ్గు ఉత్పత్తి,రవాణా ఓ.బి (మట్టి వెలికితీత) మొదలగు అంశాల పై చర్చించారు.అదే విధంగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఆయా భూగర్భ, ఉపరితల గనులకు కావలసిన యంత్రాలు, యంత్ర సామాగ్రి, పనిముట్లు, సదుపాయాలు అంశాలపై చర్చించి పలు సలహాలు, సూచనలు అందజేశారు. ఉద్యోగులందరూ కలిసికట్టుగా పనిచేయాలని,భద్రత తో ఉత్పత్తిని సాధిస్తూ సంస్థ పురోభివృద్ధికి తోడ్పడాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ వై.విజయశేఖర బాబు,ఎస్వోటుజిఎంలు జి.రఘుపతి,బి.సత్య నారాయణ,ప్రాజెక్ట్ అధికారులు కె.నాగేశ్వర రావు,జె.రాజశేఖర్, అధికారులు కె.చంద్ర శేఖర్,మధార్,వివిధ గనుల,విభాగాల అధిపతులు, అధికారులు,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీను బాబు కలిసిన రామయ్యపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు.



**అగ్నిధార(రామగిరి మండలం):** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముత్తారం మండలంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారి సోదరులు యువ నాయకులు దుద్దిళ్ల శ్రీను బాబు గారు ముత్తారం మండల పర్యటన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి బుధవారం పేట గ్రామస్తులు.బుధవారం పేట గ్రామంలోని పలు సమస్యలపై చర్చించిన బుధవారపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ బుద్ధర్తి బుచ్చయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు అరేల్లి కుమురయ్య గౌడ్, కన్నూరి శ్రావణ్, ఆరెల్లి మహేందర్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు స్వశక్తి పై ఆధారపడాలి.



### సేవా అధ్యక్షురాలు అలివేణి.

**అగ్నిధార(రామగిరి మండలం) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలో మహిళలు స్వశక్తి పై ఆధార పడాలని ఆర్జీ త్రీ సేవా అధ్యక్షురాలు,జీ.ఎం సతీమణి నరేంద్ర అలివేణి సుధాకర్ రావు అన్నారు. రామగిరి మండలం లోని సెంటినరీ కాలనీ మార్కెట్ లో మేకప్ ఆర్టిస్ట్ బుద్ధుల శోభారాణి-రవీందర్ కు చెందిన మనీషా బ్యూటీ పార్లర్ ను ఆమె ప్రారంభించారు.ప్రతి మహిళ ఇతరులపై ఆధారపడకుండా,తనకు తోచిన విద్య ద్వారా ఆర్థికంగా ఆ కుటుంబం బలోపేతానికి సహకారిగా ఉండాలని సూచించారు. ప్రస్తుతం సమాజంలో అన్ని రంగాలలో మహిళలు ముందంజలో ఉన్నారన్నారు.ప్రస్తుతం మహిళలు చిన్న ఉద్యోగం నుండి అంతరిక్షంలో విమానం నడిపే స్థాయి నుండి దేశ రక్షణలో సైనికులుగా పనిచేస్తున్న విషయాన్ని ఆమె గుర్తు చేశారు.సమాజంలో మహిళలంటే ఒక గౌరవం ఉందని సముచిత స్థానం ఉందని ఆమె అన్నారు. ప్రస్తుత జీవన విధానంలో ఖర్చులు తీవ్రంగా పెరుగుతున్నాయని,ఈ క్రమంలో మహిళలు ఆ కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉండేందుకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ లు పల్లె ప్రతిమ పీవీరావు,అల్లం పద్మా తిరుపతి, కొప్పుల గణపతి,తీగల సమ్మయ్య,కాంగ్రెస్ నాయకులు తొట్ల తిరుపతి,రొడ్డ బాపు, సేవా సెక్రటరీ కే. మల్లీశ్వరి,స్థానిక నాయకులు బుద్దుల తిరుపతి యాదవ్,డాక్టర్ బొద్దుల జగన్,సూదుల ఐలయ్య,చిందం రమేష్, చింతం కిరణ్, తన్నీరు.ప్రదీప్,కలవేనా ఓదెలు,అనుసురి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సతీమణికి పితృవియోగం



పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు సతీమణి పావని తండ్రి పర్వతనేని మాధవ రావు రాజన్న సిరిసిల్ల జిల్లా, గంభీరావుపేట మండలం, లింగన్నపేట గ్రామలో , బుధవారం రోజు పరమపదించడంతో వారి కుటుంబ సభ్యులను పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ పరామర్శించారు.

# ఏఎల్పి లో మధుమేహం పై అవగాహన కార్యక్రమం.



**అగ్నిధార(రామగిరి మండలం):** ఎద్దపల్లి జిల్లా రామగిరి మండలం రామగుండం అర్జీ త్రీ పరిధిలో గల అడ్రియాల లాంగ్ వాల్ గని ఆవరణలో మధుమేహం పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అంతర్జాతీయ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకొని అడ్రియాల లాంగ్ వాల్ గని ఉద్యోగులకు నిర్వహించిన ఆరోగ్య అవగాహన కార్యక్రమంలో భాగంగా రామగుండం ఏరియా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ పద్మ హాజరై మధుమేహం పై అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా మధుమేహం వ్యాధి బారిన పడడానికి గల కారణాలు,అదే విధంగా తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేశారు. మధుమేహం ఉన్నవారు అందరు కూడా క్రమం తప్పకుండా వైద్యులను సంప్రదించి,వారి సలహా మేరకు మందులు వాడుతూ,ఆహార నియమాలు పాటించాలని అన్నారు. అదే విధంగా శీతాకాలం దృష్టిలో ఉంచుకొని ప్రతి ఉద్యోగి వ్యాయామం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కె.జనార్ధన్,భద్రతా అధికారి రమేష్ , గుర్తింపు,ప్రాతినిధ్య సంఘాల నాయకులు గంగాధర్,కొమురయ్య, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఏకో పార్కును సుందరంగా తీర్చిదిద్దాలి



## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** వనపర్తి పట్టణంలోని ఏకో పార్కును సుందరంగా తీర్చి దిద్దేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలో అటవీ సంరక్షణ, గిరిజనుల పోడు పట్టాల సమస్యలు, రెవెన్యూ, అటవీ శాఖ భూ వివాదాల పై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఏకో పార్కులో ప్రజలు సేద తీరేందుకు, వ్యాయామం, ఉదయం నడకకు ఓపయోగ పడే విధంగా మౌలిక సదుపాయాలతో పాటు సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేసి ఇవ్వాలని అటవీ శాఖ అధికారిని సూచించారు. సైక్లింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. పోడు పట్టాల సమస్యలు ఏమున్నాయి అని ఆరా తీయగా పోడు పట్టాలకు గత సంవత్సరం 3214 దరఖాస్తులు చేసుకోగా ఎఫ్.ఆర్.సి ద్వారా 676 దరఖాస్తులు ఆమోదించి జిల్లా కమిటీకి నివేదించగా 311 దరఖాస్తులు జిల్లా కమిటీ ద్వారా ఆమోదించి 364 దరఖాస్తులు తిరస్కరించినట్లు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. మిగిలిన 2565 ఎఫ్.ఆర్.సి ద్వారా తిరస్కరించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఎలాటి దరఖాస్తులు పెండింగ్ లో లేవని అటవీ శాఖ అధికారి వివరించారు. వనపర్తి మండలంలోని దత్తా యపల్లి నుండి ముందరి తాండా వరకు, అంజనగి తాండా కు సి.సి. రోడ్డుకు అటవీ శాఖ అనుమతి లభించినట్లు తెలిపారు. కర్నే తాండా, దత్తాయ పల్లి, దొంతికుంట తాండా పరిధిలో ఇరిగేషన్ శాఖకు సంబంధించి స్థలం విషయంలో పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, షెడ్యూల్డు తెగల సంక్షేమ శాఖ అధికారి సుబ్బా రెడ్డి, తహాశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తొలి పొద్దు ఉద్యమాల ఊపిరి ఖాళోజి

## బిజెపి మండల ఉపాధ్యక్షుడు శివ శంకర్ రెడ్డి



**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా :** ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు వర్ధంతి సందర్భంగా బుధవారం కొత్తకోట మండల బిజెపి ఉపాధ్యక్షులు సందు శివశంకర్ రెడ్డి మాట్లాడుతూ కాళోజి నారాయణరావు తెలంగాణ తొలి పొద్దు అని ఉద్యమాలకు ఒక ఊపిరి లాంటి వాడని ఆయన వర్ధంతి సందర్భంగా సేవలను, మనమందరం స్మరించుకోవాలనిఅన్నారు. ప్రజాపక్షాన నిలిచి ధిక్కారమే జీవితంగా స్ఫూర్తివంతమైన జీవితాన్ని గడిపిన మానవతావాది కాళోజీ అని ఆయన పేర్కొన్నారు. బతుకంతా తెలంగాణ కోసమే అర్పించిన అక్షర తపస్వి కాళోజీ అంటూ కీర్తించారు. ఇలాంటి మహానుభావులను స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణలో ఎందరో కాళోజీలు పుడతారని ఆయన అన్నారు.

# జగిత్యాల రాష్ట్రానికి రోల్ మోడల్

## ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కామెంట్స్



**అగ్నిదారన్యూస్ ఎండ పల్లి:** %జగిత్యాల జిల్లా అభివృద్ధిని హరీష్ రావు తెలుసుకొని మాట్లాడాలనీ కాంగ్రెస్ హయంలో జరిగిన జగిత్యాల అభివృద్ధి ఉమ్మడి రాష్ట్రానికి రోల్ మోడల్ గా నిలిచిందనీ ధాన్యం సేకరణలో గత ఖరీఫ్ కంటే ముందంజలో ఉన్నామని,గత ప్రభుత్వం చేసిన అప్పు కు వడ్డీ కట్టడానికి మళ్ళీ అప్పులు చేయాల్సి వస్తుందనీ, ప్రభుత్వం మూసి ప్రక్షాళన అవశ్యకతను గుర్తించి మూసి ప్రక్షాళన మొదలు పెట్టారనీ మూసి ప్రక్షాళనలో నిర్వసితులకు న్యాయం చేసిన తర్వాతే మూసి ప్రక్షాళన మొదలు పెడుతామని ప్రజాసంక్షేమం కోసం కట్టుబడి ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని,%దీ=హా% ప్రభుత్వ హయంలో రైతులకు చేసిన రుణమాఫీ కేవలం వడ్డీ మాఫీగానే, మిగిలిపోయిందనీ,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో కి వచ్చాక ఏక కాలం లో 18వేల కోట్లతో రైతులకు రెండు లక్షల రుణవ ాఫీ చేసి రైతులను ఆదుకున్నామని రుణమాఫీ కాని రైతులకు ఈ నేల చివరి లో పూర్తిగా రుణమాఫీ చేస్తామని తెలిపారు.

**హరీష్ రావు పై విప్ లక్ష్మణ్ కామెంట్స్**

డిపెండెంట్ లీడర్ సంజయ్,హరీష్ రావుతో పాదయాత్ర చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని,సాంకేతిక కారణల తో రైతు రుణమాఫీ లో కొంత జాప్యం జరిగిందనీ, రుణమాఫీ కాని రైతుల సమస్య గురించి సీఎం దృష్టికి తీసుకెళ్ళాడం జరిగిందని,హరీష్ రావు ఎక్కడికి రమ్మంటారో చెప్పాలని, జిల్లాకు చెందిన 65 వేల కుటుంబలకు రుణమాఫీ చేసామని,రైతులు ఆత్మహత్య చేసుకుంటే ఒక్క రైతు నైన పరామర్శించార అని,డబ్బుల సంచుల సంస్కృతి మాది కాదు అని మీది మీ మామ కెసిఆర్ ది అని,ధర్మపురి లో పూజలు,యాగాలు చేసి 500 కోట్లు కేటాయిస్తాను అని చెప్పిన కేసీఆర్ అన్న మాట ఏమైందని,ధర్మపురి అభివృద్ధి ఎక్కడ జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు..

# గని ప్రమాద కుటుంబాలకు మ్యాచింగ్ గ్రాంట్ చెక్కు అందజేత.



**అగ్నిధార(రామగిరి మండలం):** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రామగుండం అర్జీ త్రీ పరిధిలో గల ఓసిపి టూ ఉపరితల గని ప్రమాదంలో మరణించిన ఉప్పుల వెంకటేశ్వర్లు, గాదం విద్యాసాగర్ ల కుటుంబ సభ్యులకు 20 లక్షల రూపాయల మ్యాచింగ్ గ్రాంట్ చెక్కులను స్థానిక జి.యం. కార్యాలయంలో అర్జీ త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అందజేశారు. సింగరేణి ఉద్యోగుల చందా రూపంలో వచ్చినటువంటి పది లక్షల రూపాయలకు అదనంగా మ్యాచింగ్ గ్రాంట్ రూపంలో పది లక్షల రూపాయలను సింగరేణి సంస్థ యాజమాన్యం అందజేస్తుందన్నారు. ఈ డబ్బులను కుటుంబ సభ్యులు అవసరాల మేరకు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం జి.రఘుపతి, గుర్తింపు,ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి,అధికారుల సంఘం ప్రతినిధి జి.శ్రీనివాసరావు,ఇంచార్జ్ పర్సనల్ విభాగాధిపతి గుర్రం శ్రీహరి, సంక్షేమాధికారి బి.మురళి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి విజయోత్సవాలే.

## మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్.



**అగ్నిధార(రామగిరి మండలం):** పెద్దపల్లి జిల్లా రామగిరి మండల కేంద్రంలోని స్థానిక శ్రీపాద భవన్ (ఐ.ఎన్.టి.యు.సి ఆఫీస్) లో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపన్న మరియు సెంటనరీ కాలనీ టౌన్ అధ్యక్షులు కాటం సత్యం గారి ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది. ఈ ప్రెస్ మీట్ కార్యక్రమానికి మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ మరియు మంథని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ బర్ల శ్రీనివాస్ పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణా ప్రజలని వంచించిగడీల పాలనను అంత మొందించి తెలంగాణ ప్రజలకి స్వేచ్ఛను అందించి ప్రజాస్వామ్య విలువలను కాపాడి నందుకు ప్రజలు జరుపుకునే విజయోత్సవాలు అని కొనియాడారు. రామగిరి ఖిల్లా కి 5కోట్లు కేటాయించి అభివృద్ధికి తోడ్పడుతున్న వ్యక్తి మంత్రి శ్రీధర్ బాబు అని గుర్తు చేశారు. మంథని నియోజకవర్గంలో కోకకోల కంపెనీ తీసుకువచ్చిన ఘనత శ్రీధర్ బాబు గారిదే అలాగే మంథని కి ఐటీ కంపెనీ తీసుకొచ్చిన ఘనత కూడా ఆయనదే. మంథని గోదావరి నుండి శివారం వరకు వంతెన నిర్మాణం కోసం నిధులు కేటాయించిన నిధులు మరియు ఇంటిగ్రేట్ స్కూల్ లకు 150 కోట్లు కేటాయించడం చాలా సంతోషంగా ఉంది. అభివృద్ధికి నిధులు కేటాయిస్తూ ఉంటే ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదు అనేది మీ అజ్ఞానానికి, అవివేకానికి నిదర్శనం అని చెప్పారు. ఆర్టీసీ బస్సులో మహిళలు ఉచిత ప్రయాణం చేస్తున్నారని మీరే చెప్పారు. 200 ఉచిత విద్యుత్ అర్హులైన పేదలందరికి అందుతుందనే విషయం బహిరంగ రహస్యం. మహిళలకు 500 రూపాయలకే వంటగ్యాస్ అందుతుంది. 18000 కోట్ల ఋుణమాఫీ ఇప్పటికీ చేసారు. కొన్ని సాంకేతిక కారణాల వల్ల ఏర్పడిన ఇబ్బందులను గుర్తించి పూర్తి స్థాయిలో డిసెంబర్ నాటికి పూర్తి చేయడానికి సంసిద్ధమై ఉంది. గత ఐటి మినిష్టర్ తీసుకు వచ్చిన పెట్టుబడులను మించి ఎక్కువ విదేశీ పెట్టుబడులను తీసుకుని వచ్చింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గౌరవ ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గారి ఆధ్వర్యంలోనే జరిగింది అని గుర్తు చేశారు. ఆస్తుల తెలంగాణా ను మీరు మీ ప్రభుత్వం అప్పుల తెలంగాణా చేస్తే మీరు చేసిన అప్పులను తీర్చే విధంగా ప్రణాళికలను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రూపొందిస్తుంది. మీరు కబ్జాలు చేసి అక్రమంగా కట్టిన వాటిపైనే ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది తప్పితే మీలా కుట్ర పూరిత చర్యలకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పూనుకోదు. విద్యార్థులను నిరుద్యోగులను మీరు లాటీలతో కొట్టిస్తే మేము కొలువులిచ్చి కుర్చీలో కూర్చోబెట్టి గౌరవించుకున్నం. గత ముఖ్యమంత్రి కేసీఆర్ గారి భాష ఎట్టిదో యావత్ తెలంగాణ ప్రజలకి తెలుసు. మూసీని మించిన కంపు ఏదైనా ఉందంటే అది కేసీఆర్ వాడే భాష మాత్రమే. కష్టాల్లో ఉన్న రైతన్నను ఆదుకునేందుకు వరికి 500 బోనస్ ఇస్తున్నాం. మేము మీ గత భారాస ప్రభుత్వం మాదిరిగా దళిత సీఎం పేరు జెప్పి దగా చేయలేదు. మూడెకరాల పేరు జెప్పి మోసం చేయలేదు. ప్రజల ఇచ్చిన హామీలను ఒక్కటొక్కటిగా నెరవేరుస్తూ మీరు చేసిన అప్పులను చెల్లిస్తూ ముందుకు వెలుతున్నాం. కాళేశ్వరం పేరుజెప్పి మీరు ఖజానాను ఖాళీ చేస్తే క్రమం తప్పిన ఆర్థిక వ్యవస్థను గాడిన పెడుతున్న ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం. మీ నాయకుడేమో డ్రింకు మాస్టారు వారి కూతురేమో లిక్కరు స్టారు వారి కొడుకేమో డ్రగ్గు మాస్టారు తెలంగాణ ప్రజల రక్తాన్ని, స్వేదాన్ని దోచుకున్న దగా ఫ్యామిలీ పార్టీ అది. గత పదేళ్ళలో ఒక్క రేషన్ కార్డు అందజేయని ప్రభుత్వం మీది. పేదలందరికి రేషన్ కార్డులు అంద జేయబోతున్న ప్రభుత్వం మాది. డబల్ బెడ్రూం పేరుజెప్పి డబ్బా కొట్టుకున్న ప్రభుత్వం మీది. చిత్తశుద్ధి తో అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లను అందజేయబోతుంది. పేద ప్రజలను దోచుకున్న ప్రభుత్వం మీదైతే పేద ప్రజలను కడుపులో పెట్టుకుని దాచుకునే ప్రభుత్వం మా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంది. నడీ రోడ్డుపై అమానుషంగా హత్యలు చేయించిన వారే సుద్దులు వల్లిస్తుంటే మంథని ప్రజలకి నవ్వాలో ఏడవాలో తెలియని పరిస్థితి దాపురించింది. ఆదివాసీ ఆడబిడ్డ సీతక్కను మంత్రిని చేసి గౌరవించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అయితే అలాంటి ఆడపడుచు పై ట్రోలింగులు చేసిన విలువలేని పార్టీ బిఆర్ఎస్ పార్టీ. దేశ ప్రధాని ని కనీసం గౌరవించని ఆహంకారం గత ముఖ్యమంత్రి కేసీఆర్ గారిది అయితే ప్రధాని ని గౌరవించి సత్కరించి తెలంగాణ ప్రజల ఆకాంక్షలను అవసరాలను ప్రధానికి వివరించి నిధులు తెస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంది. నూతన సాంకేతిక అభివృద్ధి ని సాధించటంలో భాగంగా ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ను తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సహిస్తూ ముందడుగు వేస్తుంది. సంక్షేమ హాస్టలల్లో చదువు కుంటున్న విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెంచి పిల్లలకు నాణ్యమైన భోజనం అందిస్తుంది. ఫైనల్ గా మంత్రులకే అపాయింట్మెంట్ ఇవ్వని ప్రభుత్వం మీది. సామాన్యుడు సైతం సచివాలయం వెళ్ళి ముఖ్యమంత్రి ని కలిసే అవకాశం ఉన్న ప్రభుత్వం మాది. అందుకే మాది ప్రజా ప్రభుత్వం. రేషన్ కార్డు దారులందరికి జనవరి నుండి సన్నబియ్యం అందించ బోతుంది కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం. గత మీ భారాస ప్రభుత్వం అవినీతి నియంతృత్వ పోకడలతో పాలనతో ప్రభుత్వం నడిపితే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అవినీతి మరకలను ప్రక్షాళన చేస్తూ నీతివంతమైన పాలనను అందిస్తుంది. అందు కోసమై ప్రజలు విజయోత్సవాలు చేసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ ఆరేల్లీ దేవక్క కొమరయ్య గౌడ్,మాజీ ఎంపీపీ తులసిరాం గౌడ్,పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్లె రామ్మూర్తి,రామగిరి మండల బీసీ సెల్ అధ్యక్షులు బండారి సదానందం,రామగిరి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కండే పోషం, రామగిరి మండల ప్రచార కన్వీనర్ ముస్త్యల శ్రీనివాస్,తాజా మాజీ ఎంపీటీసీ తీగల సమ్మయ్య, తాజా మాజీ ఎంపిటిసి చిందం మహేష్, తాజా మాజీ ఎంపీటీసీ కొప్పుల గణపతి, రామగిరి మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ కలవేన శ్రీకాంత్ ముదిరాజ్ మరియు రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అన్ని గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉన్నత విద్య కోసం బాలికలు దరఖాస్తు చేసుకోవాలి

## జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు.

**అగ్నిధారన్యూస్,పెద్దపల్లి, నవంబర్ -13:-ల** జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో వివిధ కారణాల చేత చదువు మానేసినటువంటి బాలికలు మరల ఉన్నత విద్య ప్రారంభించడం కొరకు నవంబర్ 25 లోపు దరఖాస్తు సమర్పించాలని జిల్లా సంక్షేమ అధికారి పి. వేణుగోపాలరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ కారణాల చేత చదువు మానేసినటువంటి బాలికలు మరల ఉన్నత విద్య ప్రారంభిస్తే అవసరమైన ఫీజు ప్రభుత్వం చెల్లించడం జరుగుతుందని, ఉన్నత విద్యను తిరిగి ప్రారంభించాలి అనుకుంటున్న బాలికలు దరఖాస్తు తో పాటు గతంలో చదివిన విద్యార్హత సర్టిఫికెట్స్ తీసి కుల దృవీకరణ పత్రం ఆధార కార్డు రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలను జత చేస్తూ జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో నవంబర్ 25 లోగా దరఖాస్తులు సమర్పించాలని, ఇతర వివరాలకు 7382452944,8106372037 ఫోన్ నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## విజయ్ దళపతి 69లో కన్నడ స్టార్ హీరో




కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ కాంపౌండ్ నుంచి రాబోతున్న సినిమా దళపతి 69 హెచ్ వినోథ్ డైరెక్ట్ చేస్తున్నాడు. పూజా హెగ్డే ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తుండగా.. ప్రేమలు ఫేం మమితా బైజు కీలక పాత్రలో నటిస్తోంది. ఈ చిత్రంలో ప్రకాశ్ రాజ్, ప్రియమణి, నరేన్, గౌతమ్ వాసుదేవ్ మీనన్, బాబీడియోల్ కీ రోల్స్ పోషిస్తున్నారు.

తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త నెట్టింట హల్ చల్ చేస్తోంది. కన్నడ స్టార్ హీరో శివరాజ్‌కుమార్ ఈ చిత్రంలో కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇంతకీ శివన్న ఈ చిత్రంలో ఎలాంటి రోల్‌లో కనిపించబోతున్నాడన్నది ప్రస్తుతానికి సస్పెన్స్ నెలకొంది. దీనిపై అధికారిక ప్రకటన రావడమే ఆలస్యమైనప్పటికీ.. ఈ వార్తను మాత్రం ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు మూవీ లవర్స్.

కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు. ఈ మూవీ 2025 దీపావళి కానుకగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. విజయ్ పొలిటికల్ ఎంట్రీ నేపథ్యంలో దళపతి 69 చివరి సినిమా కానుండటంతో..ఈ ప్రాజెక్టుపై అంచనాలు భారీగానే ఉన్నాయి. దళపతి 69 ఓవర్సీస్ థియాట్రికల్ రైట్స్ రూ.78 కోట్లు పలికాయన్న వార్త ఒకటి ఇప్పటికే అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తోంది. ఈ ధర ది గోల్, లియో చిత్రాల కంటే ఎక్కువ కావడం విశేషం.

## సందీప్ రెడ్డి వంగా స్పిరిట్ సెట్స్‌పైకి వెళ్లేది అప్పుడే..




గ్లోబల్ స్టార్ ప్రభాస్ యానిమల్ ఫేం సందీప్ రెడ్డి వంగా తో సినిమా చేయబోతున్నాడని తెలిసిందే. సందీప్ రెడ్డి వంగా కాంపౌండ్ నుంచి వస్తోన్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ స్పిరిట్ కాగా సినిమా ఎప్పుడు మొదలవుతుందంటూ తెగ చర్చించుకుంటున్న అభిమానులకు క్లారిటీ ఇచ్చేశాడు టీ సిరీస్ ఎండీ భూషణ్‌కుమార్. ఈ విషయంపై భూషణ్‌కుమార్ ఓ ఇంటర్వ్యూలో క్లారిటీ ఇస్తూ.. స్పిరిట్ సినిమా పూజా కార్యక్రమం డిసెంబర్‌లో ఉండబోతుంది. సందీప్ రెడ్డి వంగా ప్రస్తుతం స్క్రిప్ట్ రైటింగ్‌తోపాటు మ్యూజిక్ డైరెక్టర్‌తో కలిసి పాటలు సిద్ధం చేసే పనిలో ఉన్నాడు. స్పిరిట్ పూర్తిగా కాప్ డ్రామా నేపథ్యంలో ఉండబోతుంది. రెగ్యులర్ షూటింగ్ 2025 జనవరి నుంచి షురూ కానుంది. త్వరలోనే దీని గురించి ప్రకటిస్తాం. అంతేకాదు కేవలం 6 నెలల గ్యాప్‌లోనే స్పిరిట్ షూట్ పూర్తి చేస్తాం. 2026 ప్రథమార్థంలో విడుదల చేస్తామని క్లారిటీ ఇచ్చాడు. భూషణ్ కుమార్ కామెంట్స్ ప్రభాస్ అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తున్నాయి. స్పిరిట్‌లో పాపులర్ సౌత్ కొరియన్ యాక్టర్ మడాంగ్‌సియోక్ విలన్‌గా కనిపించబోతుండగా.. అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ పాన్ ఆసియన్ మూవీని భారతీయ భాషలతోపాటు చైనీస్, కొరియన్ భాషలో విడుదల చేసేలా ప్లాన్ రెడీ చేసిందట సందీప్ రెడ్డి వంగా టీం. ఇక ప్రభాస్ కెరీర్‌లో తొలిసారి స్పిరిట్ సినిమా కోసం ఖాకీ డ్రెస్ వేసుకుంటుండటంతో ఎక్జయిటింగ్‌కు లోనవుతున్నారు అభిమానులు. ఈ మూవీని సందీప్‌రెడ్డి వంగాతో కలిసి టి సిరీస్ అధినేత భూషణ్‌కుమార్ స్పిరిట్ నిర్మిస్తున్నారు.



## మహేశ్ బాబు ఎస్‌ఎస్‌ఎంబీ 29 బడ్జెట్‌పై క్లారిటీ వచ్చేసింది

తమ్మారెడ్డి భరద్వాజ కామెంట్స్ వైరల్ ఎస్ఎస్ రాజమౌళి కాంపౌండ్ నుంచి సినిమా వస్తుందంటే గ్లోబల్ బాక్సాఫీస్ వద్ద ఎలాంటి వసూళ్లు రాబడుతుందనే టాక్ మాత్రమే మొదట వినిపిస్తుంది. బాహుబలి ఫ్రాంఛైజీ, ఆర్‌ఆర్‌ఆర్ తర్వాత అంతకు మించిన ట్రెండ్ క్రియేట్ చేసేందుకు రెడీ అవుతోంది ఎస్ఎస్ఎంబీ 29 మహేశ్ బాబు లీడ్ రోల్‌లో రాబోతున్న ఈ చిత్రం రెండు పార్టులుగా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. వచ్చే ఏడాది ప్రారంభంలో సెట్స్‌పైకి వెళ్లనున్న ఈ గ్లోబల్ అడ్వెంచరస్‌కు సంబంధించిన ఆసక్తికర వార్త సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. ఇంతకీ అదేంటనుకుంటు న్నారా..? అదేనండి బడ్జెట్. ఎస్ఎస్ ఎంబీ 29 రూ.1000 కోట్లకుపైగా బడ్జెట్‌తో తెరకెక్కనుంది. ఈ విషయాన్ని ప్రముఖ దర్శకనిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ ఓ చిట్‌చాట్‌లో స్పష్టం చేశారు. అంతేకాదు భారీ స్థాయిలో ఉండబోతున్న ఈ చిత్రంలో హాలీవుడ్ యాక్టర్లు, సాంకేతిక నిపుణులు భాగం కాబోతున్నారని చెప్పారు. తమ్మారెడ్డి కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతుండమే కాదు.. సినిమాపై అంచనాలు మరింత పెంచేస్తున్నాయి.మహేశ్‌బాబు ఈ సినిమా కోసం ఇప్పటికే మేకోవర్ మార్చుకుని.. లాంగ్ హెయిర్, గడ్డం, పోనీ టెయిల్ లుక్‌లో కనిపిస్తూ సందడి చేస్తున్నాడని తెలిసిందే. యాక్షన్ డ్రామా నేపథ్యంలో ఆఫ్రికన్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ మూవీని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీని 2027 మొదటి త్రైమాసికంలో ప్రపంచవ్యా ప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నట్టు తెలుస్తోంది.

## ప్రభాస్ 'బాహుబలి'ని 'పుష్ప 2' బీట్ చేయనుందా?

ప్రస్తుతం పాన్ ఇండియా ప్రేక్షకులతో పాటు వరల్డ్ వైడ్ ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం పుష్ప 2. 2021లో వచ్చిన బ్లాక్ బస్టర్ మూవీ పుష్ప సినిమాకు సీక్వెల్‌గా వస్తుంది ఈ చిత్రం. అల్లు అర్జున్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటిస్తుంది. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమా విడుదలకు ఇంకా నెల రోజులు కూడా లేదు అన్న విషయం తెలిసిందే. ఇప్పటికే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం శరవేగంగా పోస్ట్ ప్రోడక్షన్ పనులు జరుపుకుంటుంది. మరోవైపు ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా టీం కూడా ఫుల్ బిజీగా గడుపుతుంది. ఇప్పటికే ఇండియా వైడ్ భారీ ఈవెంట్‌లను ప్లాన్ చేసిన చిత్రబృందం బిహార్ రాజధాని పాట్నాలో పుష్ప 2 ట్రైలర్‌ను నవంబర్ 17న లాంఛ్ చేయనుంది. ఇదిలావుంటే.. ఈ సినిమా సృష్టించే రికార్డులపై ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చలు జరుగుతున్నాయి. కొందరు ఏమో ఈ సినిమా అమీర్ ఖాన్ నటించిన దంగల్ రికార్డును బద్దలు గొడుతుందని కామెంట్లు చేస్తుండగా.. మరికొందరు ఈ మూవీ ప్రభాస్ ఆల్‌టైం రికార్డు ఉన్న బాహుబలి 2 సినిమా కలెక్షన్లను బద్దలు కొడుతుందని కామెంట్లు పెడుతున్నారు. ఒకవేళ ఇదే జరిగితే అల్లు అర్జున్ పుష్ప2 సినిమాతో సరికొత్త రికార్డును సృష్టించనున్నాడు. ఎందుకంటే ఇప్పటివరకు అత్యధిక కలెక్షన్లు సాధించిన ఇండియన్ సినిమాలు చూసుకుంటే మొదటి స్థానంలో అమీర్ ఖాన్ నటించిన దంగల్ (రూ.2100 కోట్లు) ఉండగా.. రెండో స్థానంలో బాహుబలి 2(రూ.1800 కోట్లు) ఉంది. వీటి తర్వాత ఆర్‌ఆర్‌ఆర్(రూ.1300 కోట్లు), కేజీఎఫ్(రూ.1200 కోట్లు) చిత్రాలు ఉన్నాయి. పుష్ప పార్ట్ 1 చిత్రం ఇండియా వైడ్‌గా రూ.400 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఈ చిత్రంకు వచ్చిన పాపులారిటీ వలన ఇప్పుడు కలెక్షన్స్ పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.






## హాలీ డేన వస్తున్న కూలీ.. రజినీకాంత్ ఫ్యాన్స్ రెడీనా?

తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ ఇటీవలే వెట్టై యాన్‌తో ప్రేక్షకుల ముందుకొచ్చాడని తెలిసిందే. కాగా తలైవా టైటిల్ రోల్‌లో నటిస్తోన్న తాజా చిత్రం కూలీ కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే లాంచ్ చేసిన కూలీ టైటిల్ టీజర్‌లో బంగారంతో డిజైన్ చేసిన ఆయుధాలు, వాచ్ చైన్లతో సూపర్ స్టార్ చేస్తున్న స్టైలిష్ యాక్షన్ పార్ట్ సినిమాపై అంచనాలు పెంచేస్తూ.. సూపర్ బజ్ క్రియేట్ చేస్తోంది. కోలీవుడ్ నుంచి రాబోతున్న మోస్ట్ ఎవెయిటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ కూలీకి సంబంధించి చాలా రోజుల తర్వాత విడుదల తేదీ వార్త ఒకటి తెరపైకి వచ్చింది. ఈ చిత్రాన్ని హాలీడేన విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నట్టు సమాచారం. అన్నీ అనుకున్నట్టుగా కుదిరితే కూలీ చిత్రాన్ని మే 1న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ఇదే నిజమైతే వేసవిలో తలైవా అభిమానులకు థియేటర్లలో పండుగే అని చెప్పొచ్చు. గోల్డ్ అక్రమ రవాణా నేపథ్యంలో సాగే కూలీలో పాపులర్ యాక్టర్ సత్యరాజ్, మహేంద్రన్, అక్కినేని నాగార్జున, మంజుమ్మెల్ బాయ్స్ ఫేం సౌబిన్ షాహిర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రంలో రజినీకాంత్ స్మగ్లర్‌గా కనిపించబోతున్న ట్టు సమాచారం. ఈ మూవీని సన్ పిక్చర్స్ బ్యానర్ పై కళానిధి మారన్ తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.



Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com